# పతాకం న్యూస్

APTEL/25/A2082

PATHAKAM NEWS TELEGU DAILY | తెలుగు దినపత్రిక

సంపుటి : 01 | సంచిక : 31 | విశాఖపట్నం | 1-11-2025 శనివారం | చీఫ్ ఎడిటర్ : ఎస్.ఎస్. రాజు | పేజీలు: 8 | వెల: రూ.5/-

Volume : 01 | Issue : 31 | VISAKHAPATNAM | 1-11-2025 SATURDAY | CHIEF EDITOR: S.S. RAJU | Pages:8 | Rate: Rs.5/-



రిపోర్టర్లు కావలెను

పతాకం న్యూస్

తెలుగు దిన పత్రికలో పనిచేయుటకు శ్రీకాకుళం, పాడేరు, గోదావరి జిల్లాలు తో పాటు ఆంధ్రప్రదేశ్‌లో గల రాయలసీమ, జిల్లాలో జిల్లా రిపోర్టర్స్ కావలెను.


అనుభవం ఉన్న వారికి మొదట ప్రాధాన్యత ఇవ్వబడును.

ప్రతి వార్త ఉన్నది ఉన్నట్టుగా రాసి చూపిద్దాం రండి...

ఆఫీస్ ఇంఛార్జ్ : ఎల్.కృష్ణ రావు

సంప్రదించవలసిన మా ఫోన్ నంబరు

9516171797, 9849349934

# ఆయుష్ శాఖలో అవినీతి భూతం

# ధనుంజయుడు

## తవ్వేకొలది బయటపడుతున్న ధనుంజయుడు అవినీతి, అక్రమాల లీలలు

- డాక్టర్స్ రిక్రూట్‌మెంట్ లో భారీ స్థాయిలో అక్రమాలు
- డిడి జడా అరాచకాలు ఆయుష్ శాఖనే కుదిపిస్తున్నాయి
- రెగ్యులర్ మరియు కాంట్రాక్టర్ డాక్టర్ నేచర్ అఫ్ డ్యూటీ విషయంలో "కోర్టు "మరియు "ఏపీ పబ్లిక్ సర్వీస్ కమిషన్" కూడా మోసం చేసిన ఘనుడు డిడి
- 21 మంది డాక్టర్లకి అన్యాయం చేసిన డిడి ధనుంజయుడు
- ఆయుష్ శాఖలో ధనుంజయుడు అరాచకాలు" పతాకం న్యూస్" వరుస కథనాలపై అవాకులు చెవాకులు పెలుతున్న డిడి ధనుజయుడు
- డాక్టర్స్ రిక్రూట్మెంట్‌లో కలెక్షన్ చేసింది డాక్టర్ రఘు అసలు సూత్రధారి పాత్రధారిగా వ్యవహరించినట్టు తెలుస్తుంది!
- డాక్టర్ రఘు వసూలు బాగోతం చాలా పెద్దదే!
- టీజెఎఫ్, పతాకం న్యూస్ ఆధ్వర్యంలో అతి త్వరలో సీఎం చంద్రబాబును కలిసి సీఐడి లేదా సిట్టింగ్ జడ్జి ఎంక్వయిరీకి కోరుతాము


(పతాకం మేజర్ న్యూస్)

ఆయుష్ శాఖలో అవినీతి భూతం రోజురోజుకీ బయటకు వస్తూ ఉన్నది. డిడి ధనుంజయుడుతో పాటు సహకరించిన "డాక్టర్ రఘు" అరాచకాలు వల్ల 21 మంది డాక్టర్లు రోడ్డున పడ్డారంటే వీళ్ళు చేసిన అక్రమాలు ఆయుష్ శాఖలోని కనివిని ఎరగని రీతిలో కోట్లాది రూపాయలు అవినీతి అక్రమాలకు పాల్పడ్డారని తెలుస్తూ ఉన్నది!.

డాక్టర్స్ రిక్రూట్మెంట్ అంటే ధనుంజయుడు, డాక్టర్ రఘు చెప్పితే జరుగుతుందంట. ఆయుష్ శాఖలో ప్రతి ఒక్క డాక్టర్ నుంచి వస్తున్నా మాటలు ఇదే చర్చ అంటా ... రెగ్యులర్ మరియు కాంట్రాక్టు డాక్టర్లు నేచర్ అఫ్ డ్యూటీ వేరు అని గౌరవ న్యాయస్థానాన్ని బురిడి కొట్టించారంటే డిడి ధనుంజయుడు, డాక్టర్ రఘు ఆయుష్ శాఖలో కమిషనర్ దగ్గర నుండి అందర్నీ తప్పుదోవ పట్టించింది. వీళ్ళు చెప్పిందే వేదం అన్నట్టుగా, ఆయుష్ శాఖను అడ్డం పెట్టుకొని 21 మంది డాక్టర్లని నట్టెట్లో ముంచేసారంటే వీళ్ల అవినీతి అక్రమాలు ఎంతవరకు ఉందో ఆయుష్ శాఖ గుర్తించి వీరిపై చర్యలు తీసుకోవాలని 21 మంది డాక్టర్లు ఆనాడు ముఖ్యమంత్రికి, డిడి మరియు బినామీ డాక్టర్ రఘుపై చర్యలు తీసుకోని, న్యాయం చేయాలని ఆనాడే "సీఎంను"కోరారు. దాన్ని కూడా నొక్కి పెట్టిన డి డి.. డిడి ధనుంజయుడు, డాక్టర్ రఘుకి ఎన్ఆర్‌హెచ్ఎం కాంట్రాక్ట్ డాక్టర్లు అసలు డాక్టర్‌లే కాదు అంట. అసలు డాక్టర్లు అంటే వీళ్లు దృష్టిలో రెగ్యులర్ డాక్టర్లు అంట, అలా చూపించి గౌరవ న్యాయస్థానాన్ని తప్పుదోవ పట్టించి ఇష్టానుసారంగా 21 మంది డాక్టర్లకు అన్యాయం చేసి ఆయుష్ శాఖను గుప్పట్లో పెట్టుకొని ఆనాటి కమీషనర్‌ను కూడా తప్పుదోవ పట్టించి మోసం చేసిన ఘనుడే డిడి ధనుంజయుడు బినామీ డాక్టర్ రఘు.

### అమరావతి పనుల్లో జాప్యం వద్దు... గడువులోగా

# పూర్తి చేయాల్సిందే: చంద్రబాబు



**అమరావతి, పతాకం న్యూస్:** రాజధాని అమరావతి నిర్మాణ పనుల్లో ఎలాంటి జాప్యం జరగకూడదని, నిర్దేశించుకున్న గడువులోగా పనులు పూర్తి చేయాల్సిందేనని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు. నిర్మాణాల్లో వేగంతో పాటు నాణ్యత విషయంలో కచ్చితమైన ప్రమాణాలు పాటించాలని సూచించారు. శుక్రవారం తన క్యాంపు కార్యాలయంలో మంత్రి నారాయణ, సీఆర్డీఏ, ఏడీసీఎల్, ఆర్థిక శాఖల ఉన్నతాధికారులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాజధానిలో చేపట్టిన భవన నిర్మాణాల పురోగతి, సుందరీకరణ పనులు, రైతులకు రిటర్నబుల్ ప్లాట్ల రిజిస్ట్రేషన్ వంటి అంశాలపై సీఎం చర్చించారు. ఏయే నిర్మాణాలు ఎంతవరకు పూర్తయ్యాయి, ఎంతమంది వర్క్ ఫోర్స్ అందుబాటులో ఉన్నారు, నిర్మాణ సంస్థలు అవసరమైన మెషినరీ, మెటీరియల్‌ను సమకూర్చుకున్నాయా అనే వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. పనుల పురోగతిని ప్రతి 15 రోజులకు ఒకసారి తానే స్వయంగా సమీక్షిస్తానని చంద్రబాబు వెల్లడించారు. (తరువాయి 2వ పేజీలో)

### ఫలించిన చర్చలు.. ఏపీలో ఎన్టీఆర్ వైద్య సేవలు

# మళ్లీ ప్రారంభం



2లో


పతాకం న్యూస్

ధర్మం కోసం పోరాటం చేస్తున్నా.. అవినీతి, అక్రమాలను బయటకు తీస్తున్నా.. పతాకం న్యూస్‌కు సహకరించగలరు

సంవత్సరం చందా రూ. 2000

PATHAKAM NEWS

State Bank of India

A/c No: 44576280686

IFSC:SBIN00021297

DUVVADA BRANCH

పతాకం న్యూస్
APTEL/25/A2082
PATHAKAM NEWS TELEGU DAILY
తెలుగు దినపత్రిక

## సంపాదకీయం

# విద్యుత్ హక్కును కాపాడుకుందాం

విద్యుత్ సవరణ బిల్లు-2025ను, అన్ని ప్రైవేటీకరణ చర్యలను రద్దు చేయాలని, ఎలాంటి ప్రైవేటీకరణ షరతులు లేకుండా సుస్థిర కార్యకలాపాల కోసం డిస్కామ్‌లకు ఆర్థిక సాయాన్ని అందచేయాలని భారత విద్యుత్ ఉద్యోగుల సమాఖ్య (ఇఇఎఫ్ఐ) డిమాండ్ చేసింది. డిస్కామ్‌లపై భారాన్ని తగ్గించేందుకు ఉత్పత్తి వ్యయాన్ని, విద్యుత్ ఖర్చులలో మార్కెట్ ఆధారిత ఒడిదుడుకులను నియంత్రించాలని సమాఖ్య కోరింది. క్రాస్ సబ్సిడీలను కాపాడాలని, రైతులు సహా అందరికీ విద్యుత్‌ను అందించడం ప్రాథమిక హక్కుగా గుర్తించాలని కోరింది. ఇందుకోసం మొత్తంగా విద్యుత్ రంగాన్ని కాపాడుకోవడానికి ఐక్య కార్యాచరణకు దిగాలని పిలుపిచ్చింది. ప్రైవేటీకరణకు కట్టబెట్టే కుట్రలో భాగంగా రుణాల ఊబిలో చిక్కుకున్న విద్యుత్ పంపిణీ కంపెనీలు (డిస్కామ్‌లు)కు లక్ష కోట్ల డాలర్ల బెయిల్ అవుట్ ప్యాకేజీని విధించాలన్న కేంద్ర ప్రభుత్వ ప్రణాళికను తీవ్రంగా ఖండించింది. ఈ ప్యాకేజీ కింద రాష్ట్రాలు ప్రైవేటు కంపెనీలకు నియంత్రణను అప్పగించాల్సి వుంటుంది లేదా డిస్కామ్‌లను స్టాక్ ఎక్చేంజ్‌ల్లో లిస్ట్ చేయాల్సి వుంటుంది. దీంతో మొత్తంగా ప్రభుత్వ విద్యుత్ వ్యవస్థను ధ్వంసం చేసేందుకు ప్రధాని నరేంద్ర మోడీ తీసుకుంటున్న అత్యంత దురాక్రమణ చర్య ఇదని విమర్శించింది. విద్యుత్ రంగాన్ని దశాబ్దాల కాలంగా ప్రైవేటీకరణ వైపు నెట్టే ప్రక్రియలో ఈ బెయిలవుట్ తాజా చర్య. 1990వ దశకం ప్రారంభం నుండి నయా ఉదారవాద రాజకీయాల్లో ఈ అంశం పాతుకుపోయింది. ఒకే ఏరియాలో అనేక ప్రైవేటు సంస్థలు పనిచేయడానికి విద్యుత్ సవరణ బిల్లు-2025 అనుమతిస్తుంది. గ్రామీణ, తక్కువ ఆదాయ కుటుంబాలను ప్రభుత్వ డిస్కామ్‌లకు వదిలిపెట్టి పట్టణ ప్రాంతాల్లోని, సంపన్న వినియోగదారులను ఎంచుకోవడానికి ఆ సంస్థలకు వెసులుబాటు కల్పిస్తుంది. దీనివల్ల విద్యుత్ బిల్లులు పెరుగుతాయి. అసమానతలు మరింత విస్తృతమవుతాయి. పునర్వ్యవస్థీకరించిన పంపిణీ రంగ పథకం (ఆర్‌డిఎస్‌ఎస్) కింద రూ.3.03 లక్షల కోట్ల నిధులను ఇస్తూ, అదనపు రుణ పరిమితులు (జిఎస్‌డిపిలో 0.5శాతం వరకు)ను అందచేయడం ద్వారా ప్రైవేటీకరణ కోసం రాష్ట్రాలపై కేంద్రం ఒత్తిడి తెస్తోంది. ఆ నిధుల కోసం రాష్ట్రాలు తమ విద్యుత్ సంస్థలను అమ్ముకోవాల్సిన పరిస్థితిని రుద్దుతున్నారు.ప్రైవేటీకరణ పదే పదే విఫలమవుతూ వచ్చింది. గత 22 సంవత్సరాలుగా ఈ సంస్కరణల ప్రక్రియ నడుస్తూ వస్తోందని ముసాయిదా విద్యుత్ సవరణ బిల్లు, 2025 పీఠికలో కేంద్ర ప్రభుత్వమే స్వయంగా అంగీకరించింది. కానీ డిస్కామ్‌లు ఎదుర్కొంటున్న సమస్యలకు ఎలాంటి పరిష్కారాలు కనుగొనడంలో విఫలమయ్యామని తెలిపింది.

ఢిల్లీలో ప్రైవేటు సంస్థలు విద్యుత్ బిల్లులను ఏటా 15 నుండి 20శాతం పెంచుతుండడంతో 2002లో కిలో వాట్‌కు రూ3.5 వుండే టారిఫ్ 2024 నాటికి రూ.7.5కి పెరిగింది. 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్‌ను అందచేయాలన్న హామీని నెరవేర్చేందుకు ఢిల్లీ ప్రభుత్వం వేల కోట్ల రూపాయిలను సబ్సిడీల రూపంలో పోసింది. 2024-25 ఆర్థిక సంవత్సరంలోనే ఏకంగా రూ.3250కోట్ల మేరకు సబ్సిడీలు ఇచ్చింది. దీనివల్ల ప్రైవేటు డిస్కామ్‌లు లబ్ది పొందాయి. ఇందుకోసం ఆరోగ్య సంరక్షణ, విద్య వంటి ఇతర సంక్షేమ రంగాల నిధులను ఇటువైపునకు మళ్లించాల్సి వచ్చింది. ఒరిస్సాలోకూడా 1999లో తీసుకువచ్చిన ప్రైవేటీకరణ చర్యలు 25 నుండి 30శాతం మేరా టారిఫ్‌లు పెరగడానికి దారి తీశాయి. దీంతో గ్రామీణ ప్రాంతాల్లో చీకటి రాత్రుళ్ళు నిత్యకృత్యమయ్యాయి. ప్రైవేటు సంస్థలు విఫలమవడంతో రూ.7వేల కోట్ల బెయిల్ అవుట్ ఇవ్వాల్సి వచ్చింది. కేంద్ర పాలిత ప్రాంతాల్లో డిస్కామ్‌ల ప్రైవేటీకరణ ప్రభుత్వం తప్పనిసరి చేసింది. చండీఘడ్‌లో ఏటా రూ.250కోట్ల లాభాలతో నడుస్తున్న సంస్థను బలవంతంగా ఈఏడాది ఫిబ్రవరిలో ప్రైవేటీకరించారు. జమ్మూకాశ్మీర్, పుదుచ్చేరి, ఇతరప్రాంతాల్లో ఇలాంటి చర్యలు కొనసాగుతున్నాయి. ప్రజలు ఎంతగా నిరసించినా ఇవి ఆగడం లేదు. యుపిలో డిస్కామ్‌ల ప్రైవేటీకరణకు జరిగిన ప్రయత్నాలకు ఎన్‌సిసిఓఇఇఇ నేతృత్వంలో కార్మికుల నుండి పెద్ద ఎత్తున నిరసనలు వెల్లువెత్తాయి. దాంతో ఈ విక్రయాలకు బ్రేక్ పడింది. ఈ నేపథ్యంలో ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను ముక్తకంఠంతో మూకుమ్మడిగా ప్రతిఘటించాలని ఇఇఎఫ్ఐ పిలుపిచ్చింది.

## భారత్, అమెరికాల మధ్య 10 ఏళ్ల రక్షణ ఒప్పందం



**కౌలాలంపూర్ :** భారత్, అమెరికాల మధ్య 10ఏళ్ల రక్షణ ఒప్పందం కుదిరింది. ఇరుదేశాల మధ్య పెరుగుతున్న వ్యూహాత్మక సంబంధాలకు ఇది ఒక సంకేతంగా రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ శుక్రవారం పేర్కొన్నారు. మలేషియాలో ఆసియాన్ రక్షణ మంత్రుల సమావేశం జరుగుతున్న సంగతి తెలిసిందే. కౌలాలంపూర్‌లో రాజ్‌నాథ్ సింగ్, అమెరికా రక్షణ కార్యదర్శి పీట్ హెగ్సెత్‌లు భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఇరువురు నేతలు రక్షణ ఒప్పందంపై సంతకం చేశారు. 10ఏళ్ల అమెరికా -భారత్ ప్రధాన రక్షణ భాగస్వామ్యం కోసం ముసాయిదాపై సంతకం చేశామని, ఇది ఇప్పటికే బలమైన మా రక్షణ భాగస్వామ్యంలో కొత్త శకానికి నాంది పలుకుతుందని సమావేశం అనంతరం రాజ్‌నాథ్ సింగ్ ఎక్స్‌లో పేర్కొన్నారు. ఈ ఒప్పందం భారత్-అమెరికా రక్షణ సంబంధాలన్నింటిలోనూ విధాన దిశానిర్దేశం చేస్తుందని రక్షణ మంత్రి అన్నారు. ద్వైపాక్షిక సంబంధాల్లో రక్షణ మూల స్తంభంగా ఉందని, స్వేచ్ఛాయుతమైన, బహిరంగమైన మరియు నిబంధనల ఆధారిత ఇండో-పసిఫిక్ ప్రాంతాన్ని నిర్ధారించడంలో తమ భాగస్వామ్యం చాలా కీలకమని అన్నారు. ఈ ఒప్పందం రక్షణ భాగస్వామ్యాన్ని ముందుకు తీసుకువెళుతుందని అమెరికా రక్షణ కార్యదర్శి పీట్ హెగ్సెత్ పేర్కొన్నారు. ప్రాంతీయ స్థిరత్వం, నిరోధానికి ఒక మూలస్తంభం అని అన్నారు. సమన్వయం, సమాచార భాగస్వామ్యం, సాంకేతిక సహకారాన్ని పెంచుకుంటున్నామని అన్నారు. ఇరు దేశాల మధ్య రక్షణ సంబంధాలు ఎన్నడూ లేనంత బలంగా ఉన్నాయని అన్నారు.

## ఫలించిన చర్చలు.. ఏపీలో ఎన్టీఆర్ వైద్య సేవలు మళ్లీ ప్రారంభం




**అమరావతి, పతాకం న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని రోగులకు ఊరటనిచ్చే వార్త. కొద్దిరోజులుగా ప్రైవేటు నెట్ వర్క్ స్పెషాలిటీ ఆసుపత్రుల్లో నిలిచిపోయిన ఎన్టీఆర్ వైద్య సేవలు తిరిగి ప్రారంభమయ్యాయి. పెండింగ్ బకాయిల విడుదల విషయమై ప్రభుత్వానికి, ప్రైవేటు ఆసుపత్రుల యాజమాన్యాలకు మధ్య నెలకొన్న వివాదం పరిష్కారమైంది. ప్రభుత్వంతో జరిగిన చర్చలు సఫలం కావడంతో సేవలను కొనసాగించేందుకు యాజమాన్యాలు అంగీకరించాయి. గత కొంతకాలంగా తమకు రావాల్సిన బకాయిలను వెంటనే విడుదల చేయాలని ప్రైవేటు నెట్ వర్క్ స్పెషాలిటీ ఆసుపత్రులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాయి. ఈ విషయంలో ప్రభుత్వం నుంచి సానుకూల స్పందన రాకపోవడంతో ఎన్టీఆర్ వైద్య సేవలను నిలిపివేస్తున్నట్లు ప్రకటించాయి. దీంతో రాష్ట్రవ్యాప్తంగా పేద, మధ్యతరగతి రోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. సకాలంలో వైద్యం అందక అనేకమంది అవస్థలు పడ్డారు. ఈ నేపథ్యంలో రంగంలోకి దిగిన ప్రభుత్వం, ఆసుపత్రుల యాజమాన్యాలతో చర్చలు జరిపింది. యాజమాన్యాలు ఎదుర్కొంటున్న సమస్యలను, డిమాండ్లను సానుకూలంగా పరిష్కరిస్తామని స్పష్టమైన హామీ ఇచ్చింది. ప్రభుత్వ హామీతో సంతృప్తి చెందిన ప్రైవేటు ఆసుపత్రులు, ఎన్టీఆర్ వైద్య సేవలను పునరుద్ధరించడానికి అంగీకరించాయి. దీంతో రోగులు యథావిధిగా ఈ సేవలను వినియోగించుకునేందుకు మార్గం సుగమమైంది.

## ఆటోను ఢీకొట్టిన లారీ.. దంపతులు మృతి



**బాపట్ల, పతాకం న్యూస్:** ప్రయాణికులు ప్రయాణిస్తున్న ఆటోను లారీ ఢీకొట్టడంతో భార్యాభర్తలలో భార్య అక్కడకక్కడే మృతిచెందగా భర్త ఏరియా వైద్యశాలలో చికిత్స పొందుతూ మరణించారు. ఈ విషాద ఘటన చీరాల కారంచేడు రహదారిలోనే గ్యాస్ గోడం వద్ద శుక్రవారం జరిగింది. అందిన వివరాల మేరకు పర్చూరు నుండి చీరాల వస్తున్న ఆటోను లారీ ఢ కొట్టింది. ఈ ప్రమాద ఘటనలో ఉప్పుటూరు గ్రామానికి చెందిన సింగమ్మ (65) అక్కడికక్కడే మృతి చెందగా, ఏరియా వైద్యశాలలో చికిత్స పొందుతూ రాఘవయ్య (75) మృతి చెందారు. క్షతగాత్రులకు చీరాల ఏరియా వైద్యశాలలో చికిత్స అందిస్తున్నారు. ప్రమాదం జరిగిన సమయంలో ఆటోలో మొత్తం ఏడుగురు ప్రయాణిస్తున్నట్లు సమాచారం. ప్రయాణికులలో 5 సంవత్సరాల బాలుడుకు తీవ్ర గాయాలయ్యాయి. పూర్తి వివరాలను అవుట్ పోస్ట్ పోలీసులు సేకరిస్తున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## యుపిఎస్సి పరీక్షల నిర్వహణకు పూర్తిస్థాయిలో ఏర్పాట్లు

**విశాఖపట్నం, పతాకం న్యూస్:** జిల్లాలో నవంబర్ 2వ తేదీన జరగబోయే యుపిఎస్సి ( యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్) పరీక్షల నిర్వహణకు పూర్తిస్థాయిలో ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను జిల్లా జాయింట్ కలెక్టర్ కె.మయూర్ అశోక్ ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన సమావేశంలో జాయింట్ కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నవంబర్ 2వ తేదీన జిల్లాలో నిర్వహించబోయే యుపిఎస్సి పరీక్షల నిర్వహణకు సంబంధించి అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ మొత్తం 3268 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరుకానున్నట్లు తెలిపారు. 7 సెంటర్లలో పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, జనరల్ ఆటిట్యూడ్ టెస్ట్ పరీక్ష ఉదయం 9:30 గంటల నుంచి 11:30 గంటల వరకు, ఆయుర్వేద టెస్ట్ మధ్యాహ్నం 2.00 గంటల నుంచి 4.00 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు.

## కాశ్మీర్ విషయంలో కాంగ్రెస్ తప్పు చేసింది : మోడీ



**గుజరాత్ :** కాశ్మీర్ విషయంలో కాంగ్రెస్ తప్పు చేసిందని ప్రధానమంత్రి మోడీ ఆరోపించారు. శుక్రవారం సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ 150వ జయంతిని పురస్కరించుకొని గుజరాత్‌లో నిర్వహించిన వేడుకల్లో పాల్గొన్న ప్రధాని మాట్లాడుతూ దేశ ఐక్యత కోసం సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ అసాధ్యాన్ని సుసాధ్యం చేసి చరిత్ర సృష్టించారని స్మరించుకున్నారు. కాశ్మీర్ విషయంలో కాంగ్రెస్ తప్పు చేసిందని, పటేల్ అభిప్రాయాలను నెహ్రూ గౌరవించలేదు అని అన్నారు. పటేల్ దూరదృష్టిని కాంగ్రెస్ మరచిపోయిందని విమర్శించారు. కాంగ్రెస్ చేసిన తప్పు వల్ల కాశ్మీర్‌లో కొంత భాగాన్ని పాక్ ఆక్రమించిందని ఆరోపించారు. ఆపరేషన్ సిందూర్ ద్వారా భారత్ బలాన్ని ప్రపంచమంతా చూసింది అని మోడీ అన్నారు.

## తుపాను నష్టంపై ప్రధాని మోదీతో వ్యక్తిగతంగా మాట్లాడతా: సీఎం చంద్రబాబు




**అమరావతి, పతాకం న్యూస్:** మొంథా తుపాను కారణంగా రాష్ట్రంలో జరిగిన ఆస్తి, పంట నష్టాన్ని అంచనా వేసి, కేంద్ర ప్రభుత్వానికి తక్షణమే ప్రాథమిక నివేదిక సమర్పించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు. క్షేత్రస్థాయిలో పరిశీలనకు కేంద్ర బృందాన్ని ఆహ్వానించాలని, తుది నివేదిక అందేలోపు తక్షణ సాయం కోరాలని సూచించారు. ఈ విషయమై తాను ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో వ్యక్తిగతంగా మాట్లాడతానని ఆయన తెలిపారు. తుఫాన్ అనంతర సహాయక చర్యలపై శుక్రవారం ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా నీట మునిగిన పంట పొలాల నుంచి యుద్ధప్రాతిపదికన నీటిని మళ్లించి రైతులను ఆదుకోవాలని సీఎం స్పష్టం చేశారు. శాటిలైట్ చిత్రాల ఆధారంగా నీరు నిలిచిన ప్రాంతాలను గుర్తించి, శనివారం నాటికల్లా ఆ నీటిని పూర్తిగా మళ్లించే పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. నియోజకవర్గాల వారీగా స్థానిక ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేసి డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచాలన్నారు. పంట దిగుబడి తగ్గిపోకుండా ఉండేందుకు శాస్త్రవేత్తల నుంచి సలహాలు, సూచనలు తీసుకోవాలని చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా బాపట్ల జిల్లాలోనే అత్యధికంగా 60 శాతం వ్యవసాయ క్షేత్రాలు నీట మునిగినట్లు అధికారులు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. బాపట్ల జిల్లాలో ఆదివారం నాటికి నీటి నిల్వలు లేకుండా చేస్తామని అధికారులు సీఎంకు హామీ ఇచ్చారు. మరోవైపు, కృష్ణా నదిలో వరద ఉధృతి ప్రస్తుతం తగ్గిందని అధికారులు వెల్లడించారు. మొంథా తుఫాన్ సహాయక చర్యల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన సుమారు 100 మంది సిబ్బందిని గుర్తించి సన్మానించాలని చంద్రబాబు అధికారులను ఆదేశించారు. శనివారం ఉదయం 10 గంటలకు ఈ సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించాలని ఆయన సూచించారు.

## ఏ.ఎల్.పురంలో గ్రామ పంచాయతీల స్వయ ఆర్థిక ప్రణాళికలు



**అరకులోయ, పతాకం న్యూస్:** గొలుగొండ మండలం ఏ.ఎల్.పురం మేజర్ పంచాయతీలో ఈ నెల 17,18 తేదీల్లో మండల పరిషత్ కార్యాలయంలో జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వాహక అధికారి ఆధ్వర్యంలో రెండు రోజుల శిక్షణా తరగతులు నిర్వహించిన సంగతి తెలిసిందే. గ్రామ పంచాయతీల ఆర్థిక బలోపేతం కోసం స్వయంగా నిధులు సమకూర్చుకోవడంపై ఈ శిక్షణ కేంద్రీకృతమైంది.ఈ కార్యక్రమంలో భాగంగా సర్పంచ్ లోచల సుజాత ఆధ్వర్యంలో పంచాయతీ ఆధీన బందులదొడ్డి, ప్రభుత్వ స్థలాలు మరియు కార్యాలయ ఆవరణ స్థలాలను పరిశీలించి,ఏయే రీతిలో వీటిని వినియోగించుకోవాలో ప్రణాళికలు తయారు చెయ్యాలో అధికారులు సమాలోచనలు చెయ్యడం జరిగింది. ఈ కార్యక్రమంలో కార్యదర్శి కె.శ్రీనివాసరావు,వీఆర్వో ఏ.రాజు, సచివాలయ సర్వేయర్,పంచాయతీ సిబ్బందితో కలిసి పంచాయతీ ఆధీన బందు దొడ్డి,కార్యాలయ ఆవరణ స్థలాలను పరిశీలించారు.

(మొదటిపేజీ తరువాయి)

## పూర్తి చేయాల్సిందే: చంద్రబాబు

ఇటీవల కురిసిన వర్షాల వల్ల పనుల్లో కొంత జాప్యం జరిగినా, రానున్న రోజుల్లో దానిని భర్తీ చేసేలా వేగం పెంచాలని సూచించారు. కొన్ని నిర్మాణ సంస్థలు ఇంకా పూర్తిస్థాయిలో వర్క్ ఫోర్స్, మెషినరీని కేటాయించలేదని, అలాంటి సంస్థలు తమ పనితీరును వెంటనే మెరుగుపరుచుకోవాలని ఆదేశించారు. భవన నిర్మాణాలకు అవసరమైన గ్రావెల్ సరఫరాలో ఇబ్బందులు తలెత్తకుండా గనుల శాఖతో సమన్వయం చేసుకోవాలని అధికారులకు సూచించారు. రాజధాని కోసం భూములు ఇచ్చిన రైతులకు కేటాయించిన రిటర్నబుల్ ప్లాట్ల రిజిస్ట్రేషన్ ప్రక్రియపై ముఖ్యమంత్రి ఆరా తీశారు. ఈ విషయంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని మంత్రి నారాయణ, అధికారులను ఆదేశించారు. ప్రస్తుతం ఇంకా 2,471 మంది రైతులకు ప్లాట్లు రిజిస్ట్రేషన్ చేయాల్సి ఉందని, కొన్ని సాంకేతిక, రైతుల వ్యక్తిగత కారణాల వల్ల ఇవి పెండింగ్‌లో ఉన్నాయని అధికారులు సీఎంకు వివరించారు. త్వరలోనే తాను రాజధాని రైతులతో సమావేశమవుతానని చంద్రబాబు తెలిపారు. నిర్మాణాలతో పాటు రాజధానిలో పచ్చదనం, సుందరీకరణ, పరిశుభ్రతకు కూడా అంతే ప్రాధాన్యం ఇవ్వాలని సీఎం స్పష్టం చేశారు. అమరావతికి 'వరల్డ్ క్లాస్ సిటీ' లుక్ రావాలంటే ఆకాశహర్మ్యాలు (హైరైజ్ బిల్డింగులు) అవసరమని అభిప్రాయపడ్డారు. ప్రైవేట్ సంస్థలు చేపట్టే నిర్మాణాలు కూడా ఐకానిక్ మోడల్‌లో ఉండేలా చూడాలని అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో వివిధ కాంట్రాక్ట్ సంస్థల ప్రతినిధులు కూడా పాల్గొన్నారు.

# మొంథా తుఫాన్ ప్రభావిత ప్రాంతాల ప్రజలకు నిత్యావసర సరుకులు పంపిణీ



**పెందుర్తి, పతాకం న్యూస్:** రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు శుక్రవారం పెందుర్తి నియోజవర్గం జీవీఎంసీ 96వ వార్డు ఏకలవ్య కాలనీలో తుఫాన్ ప్రభావంతో పునరావాస కేంద్రంలో ఉన్న ప్రజలకు అత్యవసర సరుకులు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు సీఎం రమేష్, జనసేన పార్టీ ఉమ్మడి విశాఖపట్నం రూరల్ జిల్లా అధ్యక్షులు, పెందుర్తి నియోజకవర్గం శాసనసభ్యులు పంచకర్ల రమేష్ బాబు, నగర మేయర్ పీలా శ్రీనివాసరావు, ఏపీ ఆయిల్ సీడ్ చైర్మన్ గండి బాబ్జి పాల్గొన్నారు. ఈ పంపిణీ కార్యక్రమంలో తక్షణ ఆర్థిక సహాయం కింద ఒక మనిషికి రూ.1000 గరిష్టంగా, కుటుంబానికి మూడు వేల రూపాయల నగదు పంపిణీ చేశారు. అధికారులు పునరావాస కేంద్రాలు తక్షణమే ఏర్పాటు చేసి అవసరమైన అన్ని ఏర్పాట్లు చేశారు. జిల్లా కలెక్టర్లు ముందస్తు చర్యలతో కీలక పాత్ర పోషించారు. ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ అధికారి వెంకట అప్పారావు, జీవీఎంసీ జోన్ 8 జోనల్ కమిషనర్ శంకరరావు, అనకాపల్లి జిల్లా బిజెపి పార్టీ అధ్యక్షులు ద్వారపురెడ్డి పరమేశ్వర రావు, జీవీఎంసీ వార్డు కార్పొరేటర్లు రాపర్తి కన్నా, బల్ల శ్రీనివాసరావు, సేనాపతి శంకర్రావు, ముమ్మన దేవుడు, నియోజవర్గం బిజెపి పార్టీ ఇంచార్జ్ గొర్లి రాముునాయుడు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రన్ ఫర్ యూనిటీ కార్యక్రమం



**రాజవొమ్మంగి, పతాకం న్యూస్ :** సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతిని పురస్కరించుకొని అల్లూరి సీతారామరాజు జిల్లా రాజమ్మంగి సి ఐ గౌరీ శంకర్, ఎస్సై శివకుమార్ ఆధ్వర్యంలో అల్లూరి సెంటర్ నుండి బడదనాపల్లి సెంటర్ వరకు రన్ ఫర్ యూనిటీ ర్యాలీ ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ శివకుమార్ మాట్లాడుతూ భారత దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించిన తరువాత, స్వదేశీ సంస్థానాలను భారత దేశంలో విలీనం చేయడంలో కీలక పాత్ర పోషించిన, భారత ప్రథమ హెూంశాఖ మంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి, భారతదేశ ఐక్యత, సమగ్రతలకు ఆయన చేసిన కృషిని స్మరించుకుంటూ,జాతీయ ఐక్యతా దినోత్సవం ను ప్రతి సంవత్సరం అక్టోబరు 31వ తేదీన జరుపుకోవాలని భారత ప్రభుత్వం అధికారికంగా ప్రకటించిందని అన్నారు. సర్దార్ పటేల్ ఉక్కు మనిషి స్ఫూర్తి, ఈ దినోత్సవం యొక్క ముఖ్య ఉద్దేశాలు భారతదేశానికి స్వతంత్రం సిద్ధించి అతి తక్కువ కాలంలో ప్రపంచ వ్యాప్తంగా అభివృద్ధి చెందుతున్న దేశాలలో సమానముగా ఉండడానికి కారణం స్వర్గీయ సర్దార్ వల్లభాయ్ పటేల్ అని అలాగే భారతదేశంలో ఐఏఎస్ ఐపీఎస్ పదవులను రూపకల్పన చేసి ప్రజలకు దేశ సమగ్రత దేశంలోని వివిధ వర్గాల, ప్రాంతాల ప్రజల మధ్య జాతీయ సమైక్యత మరియు సమగ్రత యొక్క సందేశాన్ని వ్యాప్తి చేయడం చేసిన మహెూన్నతుడని తెలియజేశారు. ఈ ర్యాలీలో పోలీసు సిబ్బంది, అధికారులు, పాఠశాల, కళాశాల, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## జీసీసీ గోడౌన్ వద్ద ఏఐటియుసి వ్యవస్థాపక దినోత్సవం




**అడ్డతీగల, పతాకం న్యూస్:** భారత కార్మిక వర్గ మాతృ సంస్థ ఏఐటియుసి 105వ వ్యవస్థాపక దినోత్సవం అత్యంత ఘనంగా అడ్డతీగల జిసిసి గోడౌన్ వద్ద కళాసిలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐటియుసి ఎర్రజెండాను యూనియన్ అధ్యక్షులు ఎం రాజబాబు ఎగరవేశారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ 1920 సంవత్సరంలో అక్టోబర్ 31వ తేదీన బొంబాయిలో ఏర్పడిన మన సంస్థ నేటికి 105 సంవత్సరాలు అయిందని దేశంలో 100 సంవత్సరాలు చరిత్ర గల కార్మిక సంఘం మరొకటి లేదని తెలియజేశారు. రాష్ట్రంలో ముఠా కార్మికులు పెద్దపెద్ద బరువులు మోస్తూ కాయకష్టం చేస్తున్న వీరికి వీరు ప్రయోజనాలు కాపాడే విధంగా ఒక సమగ్రమైన చట్టాన్ని రూపొందించి ఈఎస్ఐ గ్రాడ్యుటి ఇన్సూరెన్స్ వంటి సౌకర్యాలు అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. జిసిసి హమాలీలకు పని భద్రత కల్పిస్తూ నిత్యవసర వస్తువులు ధరలు పెరుగుదలకే అనుగుణంగా కూలి రేట్లు పెంపుదల చేయాలని అధికారుల్ని కోరారు. 2024 జనవరిలో పెరిగిన రెండు సంవత్సరాల అగ్రిమెంట్ డిసెంబర్ 31 ముగుస్తుందని కొత్త కూలి రేట్లు పెంపుదలకు ప్రభుత్వ అధికారులు కల్పించుకొని హమాలీలకు న్యాయం చేసే విధంగా ఎగుమతి దిగుమతి రేట్లు పెంపుదల చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అడ్డతీగల గోడౌన్ కళాసి సోదరులందరూ పాల్గొన్నారు.

## ఎటువంటి ప్రమాదం జరగకముందే విద్యుత్ స్తంభాన్ని సరి చేయాలి: అశోక్



**జీకేవీధి, పతాకం న్యూస్:** అల్లూరి జిల్లా జీకేవీధి మండలం జెర్రీల గ్రామపంచాయతీకి వెళ్లే రహదారి మార్గ మధ్య జె.రాళ్లగడ్డ రాసకోట మధ్యలో ఈ విద్యుత్తు స్తంభం సగం వాలిపోయి ఉంది.ముంథా తుఫాన్ ఈదురు గాలులకు పడిపోయే ప్రమాదంలో విద్యుత్తు స్తంభం ఉంది. విద్యుత్ శాఖ అధికారులు తక్షణమే చర్యలు తీసుకుని విద్యుత్ స్తంభమును సరైన పద్ధతిలో నిలిపి ఈ రహదారి వైపు ప్రయాణం చేసే ప్రజలు ప్రమాదంలో పడకుండా విద్యుత్ శాఖ అధికారులు తక్షణమే మేల్కోవాలి. ఈ రహదారి మార్గంలో దబ్బగొంది చింతలవాడ కొండపల్లి జె రాళ్లగడ్డ కొంద్రుపల్లి గిల్లగొంది గ్రామాల వాసులు నిరంతరంగా ప్రయాణం చేస్తుంటారు ఎటువంటి ప్రమాదం జరగక ముందే విద్యుత్ శాఖ అధికారులు మేలుకోవాలని జెర్రీల పంచాయితీ జనసేన పార్టీ అధ్యక్షులు చిక్కుడు అశోక్ కోరుతున్నారు.

## స్టూడెంట్ లెడ్ కాన్ఫరెన్స్






**అక్కయ్యపాలెం, పతాకం న్యూస్ :** అక్కయ్య పాలెం నారాయణ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో "స్టూడెంట్ లెడ్ కాన్ఫరెన్స్ " వినూత్న పద్ధతిలో దిగ్విజయంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల యొక్క తల్లి దండ్రులు పాల్గొని, విద్యార్థుల యొక్క ప్రశ్నాపత్రాలు పరిశీలించడమే కాకుండా ఇప్పటి వరకు పూర్తి అయిన పాఠ్యాంశాల నుంచి నేరుగా ప్రశ్నలను అడిగి వాళ్ళలో "నిబిడీ క్రృతమైన సృజనాత్మక శక్తిని"తెలుసు కున్నారు. ఈ రకమైన బోధనలతో తల్లి దండ్రులు సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం నారాయణ పాఠశాల" ఏ.జి.యం.రాజ్ కుమార్ , ప్రిన్సిపాల్ కె.ఉషారాణి గారు,కో ఆర్డినేటర్ కె.జ్యోత్స్న గారు, విద్యార్థులను మరియు వారి తల్లిదండ్రులను ఉద్దేశించి మాట్లాడుతూ, ఈ కార్యక్రమం యొక్క ప్రాముఖ్యతను ,ఈ రకమైన ప్రోగ్రామ్స్ ని, నిర్వహించడం ద్వారా తల్లి దండ్రులు నేరుగా వారి వారి పిల్లలలో వివిధ అంశాల పట్ల అవగాహన ఎలా ఉందో ప్రత్యక్షంగా తెలుసుకోగలిగారు.ఇది ఒక వినూత్న మైన ప్రక్రియగా ప్రతీ ఒక్కరూ కొనియాడారు. ఈ కార్యక్రమంలో,"వైస్. ప్రిన్సిపాల్ సి.హెచ్.తులసి గారు" తో పాటు ఇతర ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు..

## ఎట్టకేలకు తొలగించబడ్డ మర్రిచెట్టు మొద్దు



**చింతపల్లి, పతాకం న్యూస్:** చింతపల్లి మండలం అన్నవరం కాలనీ గ్రామ సమీపంలో ఆర్ అండ్ బి రోడ్డు ఆనుకొని గత సంవత్సరం క్రితం గాలి వానలకు మర్రి చెట్టు మొదలుతో సహా కుప్పకూలిన సంగతి మనందరికీ తెలిసినదే. రోడ్డుకి అడ్డంగా ఉండటముతో మరికొన్ని కొమ్మలు తొలగించి వాహనదారులకు ఇబ్బంది లేకుండా చేశారు. కానీ మర్రి చెట్టు మొద్దు రోడ్డుకి అడ్డంగా అలాగనే వదిలేశారు. కొత్తపల్లి జలపాతం, చింతపల్లి అందాలు చూడడం కోసం వచ్చే పర్యాటకులు చింతపల్లి మీదుగా పాడేరు జిల్లా కలెక్టర్ పిఓ ఆఫీస్ కి వెళ్ళాలి అంటే ఈ రోడ్డు ఒకటే మార్గం. తరచు ప్రమాదాలకు కారణం అయ్యే ఈ మర్రిచెట్టు మొద్దు తొలగించటానికి అధికారులకు ఏడాది కాలం పట్టింది. అన్నవరం కాలనీ యువత ప్రోత్సాహంతో డెక్కన్ దినపత్రిక వార్త ప్రచురణ కారణంగా ఎట్టకేలకు మర్రిచెట్టు మొద్దుని తొలగిస్తున్న అధికారులకు స్థానిక యువత కృతజ్ఞతలు తెలిపారు.

## ఘనంగా ముగిసిన ఆర్చరీ పోటీలు



**పరవాడ, పతాకం న్యూస్:** ఉమ్మడి జిల్లా అర్చరీ సంఘం ఆధ్వర్యంలో సంస్కృతి గ్లోబల్ స్కూల్ నందు జరిగిన జిల్లా స్థాయి సబ్ - జూనియర్ ఆర్చరీ పోటీలు సంస్కృతి గ్లోబల్ స్కూల్ లో జరిగాయి. ఈ పోటీలను జిల్లా నలుమూలల నుండి సుమారు 60 మంది క్రీడాకారులు హాజరై పోటీలలో పాల్గొన్నారు. వీరిలో రికర్వ్, కాంపౌండ్, ఇండియన్ రౌండ్ విభాగాలలో ప్రతిభ కనబర్చిన క్రీడాకారులు రేపటి నుండి విజయవాడ లో జరుగు రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొంటారని జిల్లా ఆర్చరీ ప్రధాన కార్యదర్శి కె. నిశాంత్ తెలిపారు. రాష్ట్ర స్థాయి లో పాల్గొను ఉమ్మడి విశాఖ జిల్లా బాల బాలికల జట్టు వివరాలు :- కె. సాయి మనస్వి, పి.హర్షిత, ఎన్. మోక్షిత, తాస్వి, కీర్తి మొదప్రియ, వి.కీర్తిక, వి.ఆద్య, కె.ఆశ్రీత్ సాయికృష్ణ, డి.గౌతమ్, వి.లలిత్ సాయి, పూర్వ్ రాథోడ్, ప్రసాద్ నాయుడు, మోహిత్ సాయి, ఎం.మనోజ్ కుమార్, సంతోష్.ఈ పోటీలలో ప్రతిభ కనబర్చి రాష్ట్ర స్థాయికి ఎంపికైన క్రీడాకారులకు జిల్లా అర్చరీ సంఘ ఉపాధ్యక్షులు సత్యనారాయణ అభినందనలు తెలుపుతూ రాష్ట్ర స్థాయిలో రాణించాలని అభిలషించారు.

## శారదా నది ఉగ్రరూపం




**అనకాపల్లి, పతాకం న్యూస్:** మండలంలో రజాల అగ్రహారం వద్ద మేజర్ శారదా నది, నారాయణపురం వద్ద మైనర్ శారదా గట్లకు గండ్లు పడ్డాయి. దీంతో వరద నీరు సమీపంలో వున్న గ్రామాల్లో వరి పొలాలు, చేపల చెరువులు, కొబ్బరి తోటలను ముంచేసింది. వై.లోవ గ్రామంలోకి వరద నీరు ప్రవేశించింది. సగానికిపైగా వీధులు నీటమునిగాయి. కొన్నిచోట్ల నాలుగు అడుగుల మేర నీరు నిలిచింది. సమాచారం అందుకున్న కలెక్టర్ విజయకృష్ణన్, ఎమ్మెల్యే సుందరపు విజయ్‌కుమార్, అధికారులు ఇక్కడకు వచ్చి పరిస్థితిని సమీక్షించారు. శారదా నది నీటి ప్రవాహానికి అడ్డగా ఎన్ఏవోబీలో వంతెన నిర్మించారని, దీనివల్ల వరద నీరు సముద్రంలోకి వేగంగా వెళ్లక, వెనక్కు తన్నడంతో గట్లకు గండ్లు పడడంతోపాటు వైలోవ గ్రామం ముంపునకు గురైందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. 'మొంథా' తుఫాన్ ప్రభావంతో మూడు రోజులపాటు ఎడతెరపి లేకుండా కురిసిన వర్షాలకుతోడు, ఎగువనున్న రైవాడ, పెద్దేరు, కోనాం జలాశయాల నుంచి పెద్ద మొత్తంలో వరద నీటిని విడుదల చేస్తున్నారు. దీంతో మంగళవారం నుంచి శారదా నదిలో వరద ప్రవాహం క్రమేపీ పెరుగుతూ వచ్చింది. బుధవారం రాత్రికి వరద ప్రవాహం సుమారు 25 వేల క్యూసెక్కులకు చేరిందని అంచనా. మండలంలో ప్రత్యామ్నాయ నేవల్ బేస్ (ఎన్ఏవోబీ) ఏర్పాటు కాకముందు శారదా నదికి ఎంత వరద వచ్చినా.. సాఫీగా సముద్రంలోకి పోయేది. కానీ ఎన్ఏవోబీ అధికారులు రక్షణ చర్యల్లో భాగంగా కొప్పుగొండుపాలెం వద్ద శారదా నదికి అడ్డంగా వంతెన నిర్మించి, దాని కింద ఇనుప మెష్ ఏర్పాటు చేశారు. దీంతో నదిలో వరద నీటితోపాటు కొట్టుకు వచ్చే చెట్లు, మొక్కలు, చెత్తాచెదారం ఈ వంతెన వద్ద నిలిచిపోయి నీటి ప్రవాహం మందగిస్తున్నది. ఎగువ నుంచి వచ్చే నీటికన్నా.. సముద్రంలోకి వెళుతున్న నీరు తక్కువ కావడంతో వరద నీరు వెనక్కు ఎగదన్నుతున్నది. బుధవారం రాత్రి నుంచి మేజర్, మైనర్ శారదా నదులు ఉప్పొంగాయి. గురువారం ఉదయానికి పరిస్థితి మరింత తీవ్రతరమైంది. దీంతో రజాల అగ్రహారం పరిధిలో మేజర్ శారదా, నారాయణపురం వద్ద మైనర్ శారదా నదికి భారీ గండ్లు పడ్డాయి. వరద నీరు పంటపొలాలు, చేపలు/ రొయ్యల చెరువులను ముంచెత్తింది. రజాల, మర్రిపాలెం, కట్టుబోలు, మురకాడ, మర్రిపాలెం, వెల్చూరు, పెదకలవలాపల్లి, వై.లోవ తదితర గ్రామాల్లో సుమారు 1,500 ఎకరాల్లో వరిపంట ముంపునకు గురైయిందని మండల వ్యవసాయాధికారి సుమంత తెలిపారు. ఇంకా వంద ఎకరాల్లో ఆక్వా చెరువులు కొట్టుకుపోయాయి. 50 ఎకరాల్లో కొబ్బరి తోటలు నీట మునిగాయి. ఆక్వా చెరువుల్లో రొయ్యలు, చేపలు కొట్టుకుపోవడంతో

## చింతపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా ఘనంగా జాతీయ సమైక్యత దినోత్సవం



**చింతపల్లి, పతాకం న్యూస్:** జాతీయ సమైక్యత దినోత్సవం చింతపల్లిప్రభుత్వ డిగ్రీ కళాశాల లో విద్యార్థులు ఉపాధ్యాయులు తల్లితండ్రులు మధ్య ఘనంగా నిర్వహించారు. ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ జన్మదినాన్ని పురస్కరించుకొని జాతీయ సమైక్యత దినోత్సవం లో ఆనాటి పోరాట అనుభవాలను జ్ఞాపకం చేసుకున్నారు. ఇంచార్జ్ ప్రిన్సి పాల్ డాక్టర్ మినుముల శ్రీనివాసు పాత్రుడు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలోవైస్ ప్రిన్సిపాల్ మాట్లాడుతూ భారతదేశాన్ని సమైక్యంగా ఉంచడంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ చేసిన కృషిని విద్యార్థులకు వివరించారు. స్వదేశీ సంస్థానాల విలీనాన్ని చాకచక్యంగా నిర్వహించడంలో పటేల్ కృషిని ఘనంగా కొనియాడారు. అనంతరం ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నినాదాలు ఇస్తూ ఆయనకు ఘన నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వి రమణ డిగ్రీకళాశాల అధ్యాపకులు, విద్యార్థినీ విద్యార్థులు, తల్లితండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.

## ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటికరణను నిరసిస్తూ కోటిసంతకాల సేకరణ



**చింతపల్లి, పతాకం న్యూస్:** అల్లూరి జిల్లా చింతపల్లి మండలం,ఎర్రబొమ్మల పంచాయితీలలో వై.యస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ అధినేత మాజీ ముఖ్య మంత్రి వై.యస్ జగన్ మోహన్ మరియు పాడేరు నియోజకవర్గ శాసన సభ్యులు మత్స్యరాస విశ్వేశ్వరరాజుఅదేశాల మేరకు వైసిపి మండల అధ్యక్షులు పాంగి గణబాబు ఆద్వర్యంలో ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటికరణను వ్యతిరేకిస్తూ కోటి సంతకాల సేకరణ లో భాగంగ సంతకాలను సేకరించడం జరిగింది.మండల అధ్యక్షులు గణబాబు మాట్లాడుతూ నాడు జగన్మోహన్ రెడ్డి పేదల కోసం ప్రభుత్వ మెడికల్ కళాశాలలు కట్టిస్తే నేడు కూటమి ప్రభుత్వం దానిని ప్రైవేట్ పరం చేస్తున్నారు అని మండిపడ్డారు. స్థానిక సర్పంచ్ లోత పండయ్య రాష్ట్ర ఎస్ టి విభాగం ప్రధాన కార్యదర్శి జల్లి సుధాకర్ చింతపల్లి మండల రైతు విభాగం అధ్యక్షులు రాంబాబు కార్మిక మండల అధ్యక్షులు సింహాచలం మరియు వార్డ్ మెంబర్స్ పిసా కమిటీ అధ్యక్షులు మరియు వైసిపి పార్టీ సీనియర్ నాయకులు మహిళలు కార్యకర్తలు హాజరయ్యారు.

# సుప్రీం ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ సూర్యకాంత్ నియామకం



**న్యూఢిల్లీ, పతాకం న్యూస్:** సుప్రీంకోర్టు తదుపరి ప్రధాన న్యాయమూర్తిగా (సిజెఐ) జస్టిస్ సూర్యకాంత్‌ను రాష్ట్రపతి ద్రౌపది ముర్ము నియమించారు. ఈ మేరకు కేంద్ర న్యాయశాఖా మంత్రి అర్జున్‌రామ్ మేఘ్వాల్ ప్రకటించారు. 'భారత రాజ్యాంగం ఇచ్చిన అధికారాలను వినియోగించుకుని నవంబర్ 24, 2025 నుంచి భారత ప్రధాన న్యాయమూర్తిగా సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్‌ను నియమించడానికి రాష్ట్రపతి సంతోషంగా ఉన్నారు' అని మంత్రి ఎక్స్‌లో పోస్టు చేశారు. 'ఆయనకు హృదయపూర్వక అభినందనలు, శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను' అని కూడా పోస్టు చేశారు. ప్రస్తుత సిజెఐ జస్టిస్ గవారు ఈ నెల 23న పదవీ విరమణ చేయనున్నా రు. 24న జస్టిస్ సూర్యకాంత్ 53వ ప్రధాన న్యాయమూర్తిగా బాధ్యతలు స్వీకరించనున్నారు. ఈ పదవిలో ఫిబ్రవరి 9, 2027 వరకూ అంటే సుమారు 15 నెలలు పాటు, తనకు 65 ఏళ్ల వయసు వరకూ జస్టిస్ సూర్యకాంత్ సిజెఐగా కొనసాగుతారు. హర్యానాలోని హిస్సార్ పెట్వార్‌లో 1962, ఫిబ్రవరి 10న జస్టిస్ కాంత్ జన్మించారు. రోహ్తక్‌లోని మహర్షి దయానంద్ విశ్వవిద్యాలయం నుంచి 1984లో న్యాయ పట్టా పొందారు. హిసార్‌లోని జిల్లా కోర్టులో న్యాయవాది వృత్తిని ప్రారంభించారు. 1985లోనే చండీగడ్‌లోని పంజాబ్-హర్యానా హైకోర్టుకు మారారు. రాజ్యాంగం, సర్వీసెస్, సివిల్‌కు సంబంధించిన కేసుల్లో ప్రత్యేకత సాధించారు. 2000, జులైలో హర్యానాకు అతి పిన్న వయస్కుడైన అడ్వకేట్ జనరల్‌గా నియమితుల య్యారు. 2004, జనవరి 9న పంజాబ్-హర్యానా హైకోర్టు శాశ్వత జడ్జిగా పదోన్నతి పొందే వరకూ అడ్వకేట్ జనరల్‌గా పనిచేశారు. 2018 అక్టోబర్ 5న హిమాచల్‌ప్రదేశ్ హైకోర్టు సిజెగా నియమితుల య్యారు. సుప్రీంకోర్టు న్యాయ మూర్తిగా 2019, మే 24న నియమితులయ్యారు. బీహార్‌లో ఎస్ఐఆర్ పారదర్శకంగా ఉండాలని, తొలగించిన 65 లక్షల ఓటర్ల జాబితాను బహిర్గతం చేయాలనే తీర్పునిచ్చిన ధర్మాసనంలో ఉన్నారు.

## పులిచింతల ప్రాజెక్టు వద్ద తండా రైతుల ఆందోళన



**పల్నాడు జిల్లా, పతాకం న్యూస్:** పులిచింతల ప్రాజెక్టు నుండి దిగువకు నీళ్లు వదలడంతో తమ పొలాలు నీట మునుగుతున్నాయని తండా రైతులు ఆందోళన చేపట్టారు. ప్రాజెక్టుకు రెండు కిలోమీటర్ల దూరంలో ఉన్న జడపల్లి తండా, కంచుబోడు తండాలకు చెందిన రైతులు మాట్లాడుతూ.. ఎటువంటి సమాచారం లేకుండా నీటిని విడుదల చేశారని, దీనివల్ల తమ పొలాలు నీట మునుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. పొలాలు ముంపునకు గురి అవుతుండటంతో పాటు భూములు కోతకు గురవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. తమ పొలాల ముంపునకు గురికాకుండా ఎత్తైన కాంక్రీట్ గోడ నిర్మించాలంటూ రైతులు డిమాండ్ చేస్తున్నారు.

## నర్సీపట్నంలో ఎయిడ్స్ పై అవగాహన ర్యాలీ



**నర్సీపట్నం, పతాకం న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ఆదేశాల మేరకు జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ మరియు జిల్లా ఎయిడ్స్ నివారణ నియంత్రణ విభాగం సహకారంతో గురువారం సమిద స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో బి.ఆర్. డిగ్రీ కాలేజీలో ఇంటెన్సిఫైడ్ ఐ.ఇ.సి. క్యాంపెయిన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రాజెక్ట్ మేనేజర్ వరహాలు బాబు మాట్లాడుతూ, హెచ్.ఐ.వి-ఎయిడ్స్ వ్యాప్తి కారణాలు, జాగ్రత్తలు, చికిత్స, మరియు బాధితుల పట్ల వివక్షత లేకుండా సమాజంలో సమానంగా మెలగాలని సూచించారు. యువతలో అవగాహన పెంచేందుకు కాలేజ్ నుండి పోస్టాఫీస్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ డైరెక్టర్ డి.వీరభద్రరావు, ఓఆర్‌డబ్ల్యుసీహెచ్ బాలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పాతమల్లంపేటలో కొత్త విద్యుద్దీపాలు ఏర్పాటు

**గొలుగొండ, పతాకం న్యూస్:** మిచౌంగ్ తుఫాను ప్రభావంతో గొలుగొండ మండలం పాత మల్లంపేట గ్రామంలో వీధి దీపాలు పనిచేయకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఈ నేపథ్యంలో గ్రామస్తుల అభ్యర్థన మేరకు సర్పంచ్ మామిడి ఆదిలక్ష్మి వ్యక్తిగత పర్యవేక్షణలో కొత్త బల్బులు ఏర్పాటు చేయించారు. గ్రామ యువకుల సహకారంతో ఈ పనులు వేగంగా పూర్తయ్యాయి. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ రమణమ్మ, టీడీపీ నాయకులు గెడ్డం ఆనంద్ పాల్గొన్నారు. సర్పంచ్ చొరవకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.



# ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో విజిలెన్స్ అవగాహన వారోత్సవాలు




**గాజువాక, పతాకం న్యూస్:** నేటి విద్యార్థులు నైతిక విలువలతో కూడిన విద్యను అభ్యసించి ఉన్నత స్థాయికి ఎదగాలని ఉక్కునగరం పవర్ గ్రిడ్ సంస్థ చీఫ్ మేనేజర్ పి.రాజు పిలుపునిచ్చారు. విజిలెన్స్ అవగాహన వారోత్సవాల్లో భాగంగా సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం పరవాడ ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థినిలకు "విజిలెన్స్: మనందరి సంయుక్త భాధ్యత" అనే అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ పోటీలో 25 మంది విద్యార్థినిలు పాల్గొనగా అందులో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలకు గాను టీ.కారుణ్య, ఎన్.దీక్షిత , బి.పూజిత ఎంపిక కాగా , జి.దీక్షిత ప్రియ, జి.దుర్గ ప్రోత్సాహక బహుమతులు గెలుపొందారు . వీరికి పవర్ గ్రిడ్ సంస్థ చీఫ్ మేనేజర్ పి.రాజు చేతులు మీదుగా బహుమతులు ప్రధానం చేసారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి రాజశ్రీ, ఉపాధ్యాయినులు నాగ లక్ష్మి, కుమారి పవర్ గ్రిడ్ సంస్థ నుండి సుబ్రహ్మణ్యం, పైల అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## పోక్సో కేసులో సుప్రీంకోర్టు సంచలన తీర్పు... బాధితురాలినే పెళ్లాడిన దోషికి శిక్ష రద్దు!



**న్యూఢిల్లీ, పతాకం న్యూస్:** మైనర్ బాలికపై లైంగిక దాడి కేసులో శిక్ష అనుభవిస్తున్న వ్యక్తి విషయంలో సుప్రీంకోర్టు చరిత్రాత్మక తీర్పు వెలువరించింది. సంపూర్ణ న్యాయం అందించే లక్ష్యంతో రాజ్యాంగంలోని ఆర్టికల్ 142 కింద తనకు సంక్రమించిన ప్రత్యేక అధికారాలను ఉపయోగించి, పోక్సో చట్టం కింద దోషిగా తేలిన వ్యక్తికి విధించిన శిక్షను రద్దు చేసింది. కేసులోని విలక్షణమైన వాస్తవాలు, ప్రత్యేక పరిస్థితులను పరిగణనలోకి తీసుకుని ఈ నిర్ణయం తీసుకుంటున్నట్లు స్పష్టం చేసింది. మైనర్ బాలికను కిడ్నాప్ చేసి, లైంగిక దాడికి పాల్పడిన కేసులో ఓ వ్యక్తికి ట్రయల్ కోర్టు శిక్ష విధించింది. పోక్సో చట్టంలోని సెక్షన్ 6 కింద పదేళ్ల కఠిన కారాగార శిక్ష, ఐపీసీ సెక్షన్ 366 కింద ఐదేళ్ల జైలు శిక్ష పడింది. ఈ తీర్పును సవాలు చేస్తూ నిందితుడు సుప్రీంకోర్టును ఆశ్రయించాడు. ఈ అప్పీల్ విచారణలో ఉండగానే కేసు అనూహ్య మలుపు తిరిగింది. నిందితుడు, బాధితురాలు (ప్రస్తుతం మేజర్లు) మే 2021లో వివాహం చేసుకున్నారు. వారికి ప్రస్తుతం ఏడాది వయసున్న కుమారుడు కూడా ఉన్నాడు. తాను తన భర్తతో సంతోషకరమైన, ప్రశాంతమైన జీవితాన్ని గడపాలని కోరుకుంటున్నట్లు బాధితురాలు (ప్రస్తుతం భార్య) అఫిడవిట్‌లో పేర్కొన్నారు. ఈ అసాధారణ పరిస్థితులను పరిశీలించిన జస్టిస్ దీపాంకర్ దత్తా, జస్టిస్ అగస్టిన్ జార్జ్ మసీహ్‌లతో కూడిన ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేసింది. "నేరం అనేది కేవలం వ్యక్తికి వ్యతిరేకంగా జరిగింది కాదు, సమాజానికి వ్యతిరేకంగా జరిగింది. కానీ, వాస్తవ పరిస్థితులను విస్మరించలేం" అని పేర్కొంది. "ఈ కేసులో నేరం కామంతో జరిగింది కాదు, ప్రేమతో జరిగింది. ఇప్పుడు నిందితుడిని జైలులో ఉంచితే, వారి కుటుంబం విచ్ఛిన్నమవుతుంది. బాధితురాలికి, పసిబిడ్డకు, చివరకు సమాజానికి కూడా తీరని నష్టం జరుగుతుంది. న్యాయం కోసం కొన్నిసార్లు చట్టం కూడా తలవంచాల్సి ఉంటుంది" అని ధర్మాసనం అభిప్రాయపడింది. అయితే, ఈ తీర్పుతో పాటు నిందితుడికి సుప్రీంకోర్టు కఠిన షరతు విధించింది. "తన భార్యాబిడ్డలను జీవితాంతం గౌరవంగా పోషించాలి. వారిని ఎట్టిపరిస్థితుల్లోనూ వదిలివేయకూడదు. అలా చేస్తే తీవ్ర పరిణామాలుంటాయి" అని హెచ్చరించింది. ఈ కేసులోని ప్రత్యేక పరిస్థితుల దృష్ట్యా మాత్రమే ఈ తీర్పు ఇస్తున్నామని, దీనిని ఇతర కేసులకు ఉదాహరణగా పరిగణించరాదని సర్వోన్నత న్యాయస్థానం స్పష్టం చేసింది.

## గొలుగొండ మండలంలో విస్తృతంగా పశు వైద్య సేవలు



**గొలుగొండ, పతాకం న్యూస్:** మిచౌంగ్ తుఫాను ధాటికి ముంపు బారిన పడిన పశువులకు గొలుగొండ మండలంలో రైతు సేవా కేంద్రాల పశువైద్య సహాయకులు అన్నీ గ్రామాల్లో పశు ఆరోగ్య శిబిరాలు నిర్వహించి,చికిత్స అందించడం జరుగుతుంది. మండల పశువైద్యులు 1962 సంచార పశు వైద్యశాల సహాయంతో శుక్రవారం గుండుపాల,చీడిగుమ్మల,పాకలపాడు గ్రామాల్లో పర్యటించి,అనారోగ్యంతో వున్న పశువులకు చికిత్స చేశారు. పశువైద్యులు రైతులకు సూచనలు చేయడం జరిగింది. అలాగే

పశువులను తేమ ఉన్న చోట కట్టకుండా ఎండ తగిలేలా కట్టాలని,నీరు నిలిచి ఉండటంతో దోమలు,కీటకాల బారిన పడే ప్రమాదం ఉందని,నీటిని నిలవ ఉండకుండా చూడాలని,పాకల చుట్టూ బ్లీచింగ్ పౌడర్ చల్లాలని, పశువులకు పరిశుభ్రమైన తాగునీరు నిత్యం అందుబాటులో ఉంచాలని సలహా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల పశు వైద్యులు డాక్టర్ దుర్గాప్రసాద్,డాక్టర్ సురేష్,డాక్టర్ శిరీష,సంచార పశువైద్యురాలు డాక్టర్ హరిత,పశు ఆరోగ్య సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## ఎస్.కోటపై తర్జనభర్జన

### విశాఖ జిల్లాలో విలీనం చేయాలనే డిమాండ్



**విశాఖపట్నం, పతాకం న్యూస్:** జిల్లాల పునర్విభజన నేపథ్యంలో ప్రస్తుతం విజయనగరం జిల్లాలో ఉన్న శృంగవరపుకోట అసెంబ్లీ నియోజకవర్గాన్ని విశాఖపట్నం జిల్లాలో విలీనం చేయాలనే డిమాండ్ వినిపిస్తోంది. ఎస్.కోట అసెంబ్లీ సెగ్మెంట్ విశాఖపట్నం పార్లమెంటు నియోజకవర్గ పరిధిలో ఉంది. అందువల్ల ఆ నియోజకవర్గాన్ని విశాఖ జిల్లాలో విలీనం చేయాలని కోరుతూ జిల్లాల పునర్విభజనపై ఏర్పాటైన మంత్రివర్గ ఉపసంఘానికి పలు రాజకీయ పార్టీల నాయకులు, ప్రజలు వినతులు ఇచ్చారు. గత ప్రభుత్వ హయాంలో చేపట్టిన జిల్లాల పునర్విభజనలో తలెత్తిన లోపాలను సరిదిద్దేందుకు కూటమి ప్రభుత్వం నిర్ణయించింది. దీనికి అనుగుణంగా ప్రస్తుత జిల్లాల్లో మార్పులు, చేర్పులపై ఏర్పాటుచేసిన మంత్రివర్గ ఉపసంఘం మూడు రోజుల క్రితం సమావేశమైంది. గత ప్రభుత్వం 2022లో కొత్త జిల్లాలు ఏర్పాటుచేసినప్పుడు ఎస్.కోటను విశాఖపట్నంలో విలీనం చేయాలనే డిమాండ్ వచ్చింది. అయితే అందుకు విజయనగరం జిల్లాకు చెందిన వైసీపీ పెద్దలు అడ్డుచెప్పడంతో ప్రభుత్వం ఎస్.కోటను విజయనగరం జిల్లాలోనే కొనసాగేలా నిర్ణయం తీసుకుంది. దీనిపై అప్పట్లో తీవ్ర వ్యతిరేకత వచ్చింది. అయినా వైసీపీ నేతలు పట్టించుకోలేదు. గత ఏడాది ఎన్నికల సమయంలో తాము అధికారంలోకి వచ్చిన తరువాత ఎస్.కోటను విశాఖపట్నంలో విలీనం చేస్తామని టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు హామీ ఇచ్చారు. ఆయన సీఎం అయిన తరువాత టీడీపీ నేతలు ఎన్నికల హామీ విషయాన్ని ప్రస్తావించారు. ఇదేవిధంగా రాష్ట్రంలోని మిగిలిన జిల్లాల్లో ఇబ్బందులను సీఎం దృష్టికి నేతలు తీసుకువెళ్లడంతో మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటుచేశారు. జిల్లాల నుంచి అభ్యంతరాలు, వినతులను నేరుగా ఉపసంఘం తీసుకుంది. ఇంకా జిల్లా యంత్రాంగాల ద్వారా మంత్రివర్గ ఉపసంఘానికి నేతలు నివేదికలు పంపించారు. విశాఖ జిల్లాకు సంబంధించి ఎస్.కోటను విశాఖ జిల్లాలో విలీనం చేయాలని వచ్చిన వినతులను మంత్రివర్గ ఉప సంఘానికి పంపారు. ఒకవేళ ఎస్.కోట నియోజకవర్గాన్ని విశాఖ జిల్లాలో విలీనం చేయాలనుకుంటే ఆ పరిధిలోని నాలుగు మండలాలను విశాఖపట్నం లేదా భీమిలి డివిజన్‌లో విలీనం చేయాల్సి ఉంటుంది.

## శిథిలమైన రోడ్లు వెంటనే నిర్మాణం చేయాలి




**పరవాడ, పతాకం న్యూస్:** పరవాడ మండల కేంద్రమైన సినిమాహాల్ జంక్షన్లో శిథిలమైన రోడ్లను వెంటనే నిర్మాణం చేయాలని సిఐటియు ఆధ్వర్యంలో శుక్రవారం రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గనిశెట్టి సత్యనారాయణ మాట్లాడుతూ లంకెలపాలెం నుండి పరవాడ, ఉక్కు నగరం నుండి పరవాడ, పరవాడ అచ్యుతాపురం రోడ్లు శిథిలమై భారీ గోతుల్లో ద్విచక్ర వాహనదారులు, కార్లు, ఆటోలు పడి ప్రమాదాలకి గురవుతున్నారని అన్నారు. వెంటనే రోడ్ల నిర్మాణంకు ప్రభుత్వం చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. హిందూజా బొగ్గు లారీలు అధికలోడలతో ఈ మార్గం నుండి ప్రయాణించడం వలన రోడ్లు శిథిలావస్థకు గురవుతున్నాయని వెంటనే ఆర్టీవో, పోలీస్ అధికారులు ఈ బొగ్గు లారీలపై కేసులు నమోదు చేయాలని గనిశెట్టి డిమాండ్ చేశారు. రోడ్ల నిర్మాణానికి ప్రభుత్వం నిధులు విడుదల చేసి రోడ్ల నిర్మించాలని డిమాండ్ చేశారు. గతంలో చంద్రబాబు నాయుడు పరవాడలో అట్టహాసంగా గుంతలు పూడ్చే కార్యక్రమం చేపట్టినప్పటికీ ఫలితం లేకుండా పోయిందన్నారు. లేనిపక్షంలో భారీ ఎత్తున ఆందోళన చేపట్టవలసి వస్తుందని గనిశెట్టి హెచ్చరించారు. హిందూజా బొగ్గు లారీలను ఈ మార్గం గుండా రాకుండా అధికారులు నిలుపుదల చేయాలని అధిక లోడ్లు వేస్తున్న బొగ్గు లారీ యాజమాన్యాలపై కేసులు నమోదు చేయకపోతే ప్రజాసంఘాలుగా మేమే అడ్డుకుంటామని గనిశెట్టి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు కొల్లి అప్పారావు, గండి శ్రీనివాసరావు, బి.అప్పలనాయుడు, సిహెచ్ వెంకనాయుడు, రెడ్డి సన్యాసిరావు, తదితరులు పాల్గొన్నారు

# తోటవాడలో కూలే స్థితిలో బీసీ వసతిగృహం

**శ్రీకాకుళం, పతాకం న్యూస్:** అది బడుగు పిల్లల వసతిగృహం. 50 ఏళ్ల కిందట నిర్మించిన భవనం. ఎక్కడికక్కడ పెచ్చులూడి ఎప్పుడు కూలిపోతుందో తెలియని పరిస్థితి. కొద్దిపాటి వర్షం పడినా స్లాబ్ నుంచి నీరు కారుతుంది. రెండేళ్ల కిందట పరిశీలించిన ఇంజనీరింగ్ అధికారులు దాన్ని ఖాళీ చేయాలని ప్రభుత్వానికి సిఫార్సు చేశారు. దీనిపై బిసి సంక్షేమ అధికారులు అప్పట్లోనే ప్రతిపాదనలు పంపినా ప్రభుత్వం క్లియరెన్స్ ఇవ్వలేదు. దీంతో, ముందుజాగ్రత్తగా అధికారులు వారిని సమీపంలోని ఉన్నత పాఠశాలలో రాత్రి పడుకోబెడుతున్నారు. భోజనాలు, స్నానాలకు మాత్రం హాస్టల్‌కు వస్తున్నారు. ఇదీ శ్రీకాకుళం జిల్లా బూర్జ మండలం తోటవాడ బిసి బాలుర సంక్షేమ వసతిగృహంలోని పరిస్థితి. ఈ వసతి గృహం పాటు పలు వసతి గృహాలను పరిశీలిస్తే ఈ విషయం స్పష్టమవుతుంది. తోటవాడ బిసి బాలుర వసతిగృహంలో 48 మంది విద్యార్థులు చదువుతున్నారు. సుమారు ఐదు దశాబ్దాల కిందట నిర్మించిన ఈ భవనం ప్రస్తుతం శిథిలావస్థకు చేరుకుంది. హాస్టల్లో పేరుకు 12 గదులు ఉన్నా, పూర్తిగా దెబ్బతినడంతో ఎనిమిది గదులకు తాళాలు వేసేశారు. కాస్తాకూస్తో బాగున్న గదుల్లో విద్యార్థులను ఉంచుతున్నారు. ఆ గదుల నుంచి విద్యార్థులు ఉంటున్న సయమంలోనే స్లాబ్ నుంచి పెచ్చులూడి పడడంతో అధికారులు వారిని రాత్రివేళ్లలో అక్కడ ఉంచడం లేదు. సమీపంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని ఓ గదిలో పడుకోబెడుతున్నారు. విద్యార్థులు ఉదయం వసతిగృహానికి వచ్చి కాలకృత్యాలు తీర్చుకుంటున్నారు. హాస్టల్ భవనం పరిస్థితి బాగాలేకపోవడంతో వర్షాలు, తుపాన్ల సందర్భంలో వారికి సెలవు ఇచ్చి ఇళ్లకు పంపేస్తున్నారు. పలుమార్లు ఇళ్లకు పంపేస్తుండడంతో తమ చదువులు సక్రమంగా సాగడం లేదని వారు వాపోతున్నారు. బిల్డింగ్ బాగాలేదని ఇంజనీరింగ్



అధికారులు సూచించిన తర్వాతే విద్యార్థులను దగ్గర్లో ఉన్న పాఠశాలల్లో పడుకో పెడుతున్నామని బిసి సంక్షేమాధికారి ఇ.అనురాధ తెలిపారు. కొత్త భవనం కోసం ప్రభుత్వానికి రెండేళ్ల కిందట డిటైల్ రిపోర్టు పంపామని, పెరిగిన అంచనా వ్యయంతో మరోసారి ప్రతిపాదనలు పంపిస్తామని తెలిపారు.

జిల్లాలో ఎయిర్‌పోర్టులు, థర్మల్ పవర్ ప్లాంట్ల కోసం రైతుల నుంచి వేలాది ఎకరాల భూమిని తీసుకుంటున్న టిడిపి కూటమి ప్రభుత్వం గిరిజన విద్యార్థుల హాస్టల్ భవనానికి మాత్రం కనీసం పది సెంట్ల జాగాను ఇవ్వడానికి దృష్టి సారించడం లేదు. దీంతో, ఏజెన్సీ, మారుమూల ప్రాంతాల నుంచి వచ్చి జిల్లా కేంద్రంలో చదువుకుంటున్న గిరిజన విద్యార్థులు పరాయి పంచన కాలం వెళ్లదీయాల్సి వస్తోంది. జిల్లా కేంద్రంలో గిరిజనులు సభలు, సమావేశాలు నిర్వహించుకునేందుకు నిర్మించిన గిరిజన భవన్‌లో ఉండాల్సి వస్తోంది. ఇంటర్, డిగ్రీ, పాలిటెక్నిక్, నర్సింగ్ తదితర కోర్సులు చదివే విద్యార్థులు సుమారు 210 మంది ఉంటున్నారు. కల్యాణ మండపం మాదిరిగా నిర్మించిన రెండంతస్థుల భవనంలో నాలుగు మరుగుదొడ్లే ఉన్నాయి. బహిర్భూమి కోసం సమీపంలోని నాగావళి నదికి వెళ్తున్నారు. వసతిగృహానికి సమీపంలోగల గిరిజన ఆశ్రమ పాఠశాలల్లోని ఆర్ఒ ప్లాంట్ నుంచి నీళ్లు తెచ్చుకుంటున్నారు. హాలులోనే భోజనం, అక్కడే పడుకోవాల్సి వస్తోంది. చలికాలంలో, తుపానుల సమయంలో గాలులకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వీరికి సొంత భవనం నిర్మాణానికి స్థలం కావాలని కోరుతూ గతంలో ఐటిడిఎ పిఒగా పనిచేసిన యశ్వంత్ కుమార్ రెడ్డి, ప్రస్తుత కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ కూడా ప్రభుత్వానికి లేఖ రాసినా ఫలితం లేకపోయింది.

## తుఫాను బాధితులకు ఉచితంగా నిత్యవసర సరుకులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే లలిత కుమారి



**విజయనగరం, పతాకం న్యూస్:** తుఫాను కారణంగా నష్టాన్ని గుర్తించి ఒక్కొక్క కుటుంబానికి 50 కేజీలు రైస్, కూరగాయలు, నూనె, పంచదార, మూడు వేల రూపాయలు చొప్పున ఎమ్మెల్యే కోళ్ల లలిత్ కుమార్ చేతుల మీదుగా అందజేయడం జరిగింది. అనంతరం ఆమె మాట్లాడుతూ మొంథా తుఫాను వలన ప్రాణ నష్టం జరగకుండా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిరంతరం అధికారులను అప్రమత్తం చేస్తూ ప్రాణ నష్టము జరగుకుండా తగు జాగ్రత్తలు తీసుకోవడం జరిగింది అని ఆమె కొనియాడారు. అనంతరం మండల పార్టీ అధ్యక్షుడు గొంప వెంకటరావు ఎమ్మెల్యే తో మాట్లాడుతూ గ్రామాలలో బాధితులను గుర్తించే సమయంలో కూటమి నాయకులతో సంప్రదించకుండా ఎమ్మార్వో జె. రాములమ్మ వ్యవహరించడం తీరిపై అసహనం వ్యక్తం చేశారు. నిత్యవసర సరుకులు పంపిణీ చేయడం కాదు ఇల్లు కోల్పోయిన వారికి గత ప్రభుత్వం ఏ విధంగా బాధితులకు ఇంటి స్థలాలు కొని ఇంటి నిర్మాణాలు చేపట్టారో అదేవిధంగా ఇల్లు కోల్పోయిన వారికి ఉచితంగా గృహములు మంజూరు చేయాలని ఎమ్మెల్యేకు తెలియజేశారు. ఎన్.డి.ఎ. కూటమి ప్రభుత్వంలో మండల స్థాయి జనసేన నాయకులకు ఏ విధమైన సమాచారం ఇవ్వకపోవడం పట్ల మండల స్థాయి జనసేన నాయకులు అసహనం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో జె.రాములమ్మ, ఎంపీడీవో సిహెచ్ సూర్యనారాయణ, డి.టి. రామకృష్ణ, ఎస్. కోట టిడిపి మహిళా అధ్యక్షురాలు గుమ్మడి భారతి, మండల టిడిపి ప్రధాన కార్యదర్శి కొట్యాడ రమణమూర్తి, టిడిపి ఉపాధ్యక్షుడు పోతల రమణ, మండల ఐటీడీపీ అధ్యక్షుడు సేనాపతి గణేష్, మాజీ ఎంపీపీ ఎస్టీ కమిటీ మెంబర్ దాసరి లక్ష్మి, తెలుగు యువత రైతు సంఘం ఉపాధ్యక్షుడు సిరికి రమణ, టిడిపి విశాఖపట్నం పార్లమెంట్ కమిటీ మెంబర్ జనపురెడ్డి ఈశ్వర్ రావు పాల్గొన్నారు.

## తాగునీటి వనరశ్రీనులపై దృష్టి పెట్టాలి

**విజయనగరం, పతాకం న్యూస్:** మొంథా తుఫాన్ నేపథ్యంలో రోగాలు ప్రబలకుండా జిల్లా వ్యాప్తంగా రక్షిత తాగునీటి పథకాల ట్యాంకులను శుభ్రపరచాలని మంత్రి కొండపల్లి శ్రీనివాస్, కలెక్టర్ రాంసుందర్‌రెడ్డి ఆదేశించారు. వారి ఆదేశాలతో గ్రామీ ణ నీటి సరఫరా విభాగం ప్రత్యేక దృష్టి సారించింది. దీంతో క్షేత్రస్థాయి నుంచి నివేదికలు తెప్పించుకున్న గ్రామీణ నీటి సరఫరా విభాగం ఉన్నతాధికారులు ప్రక్షాళన చర్యలకు శ్రీకారం చుట్టారు. తక్షణమే అన్ని రక్షిత తాగునీటి పథకాలు, ట్యాంకర్లలో తగిన మోతాదులో క్లోరినేషన్ చేయాలని నిర్ణయించారు. నదీతీర ప్రాంతా ల్లో ఉన్న గ్రామాలకు నీటిని అందించే ఇన్‌ఫిల్టర్ బావుల వద్ద వరదనీరు చేరింది. అలాంటి చోట్ల నీటిని వాటర్ ట్యాంకులకు లిఫ్ట్ చేయొద్దని అధికారులకు సూచించారు. విజయనగరం జిల్లా పరిధిలోని 777 గ్రామాలు ఉండగా.. వీటిలో నివసించే ప్రజలకు నీటి సరఫరా కోసం 150 బావులు, 30 రక్షిత తాగునీటి పథకాలు, 15,800 చేతిబోర్లు ఉన్నాయి. అయితే నదీ పరివాహక ప్రాంతాల్లో ఉన్న 7 రక్షిత తాగునీటి బావులు, పథకాలు ప్రస్తుతం వరదనీటిలో ఉన్నాయి. వీటి పరిధిలో ఉన్న 150 గ్రామాలకు తాగునీటి సరఫరా ప్రశ్నార్థకంగా మారింది. ఈ నేపథ్యంలో మంత్రి, కలెక్టర్ ఆదేశాల మేరకు ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు ఈ 150 గ్రామాల ప్రజలకు ట్యాంకర్ల ద్వారా సురక్షితమైన తాగునీరును అందిస్తున్నారు. ప్రస్తుతం ఆయా పథకాల పరిధిలో తాగునీరు సరఫరా అయ్యే పైపులైన్లలో మట్టి, బురదను తొలగించే కార్యక్రమం జరుగుతుంది. అదే విధంగా రక్షిత తాగునీటి పథకాలు, బావులు, బోర్ల వద్ద ప్రత్యేకంగా పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఆయా ప్రాంతాల్లో చేరిన బురదను తొలగించి, బ్లీచింగ్ పౌడర్ వేయడంతో పాటు ఆయా ట్యాంకులను కూడా యుద్ధ ప్రాతిపదికన శుభ్రం చేయాలని నిర్ణయించారు. ఈ ప్రక్రియ అంతా పూర్తయ్యేసరికి వారం రోజులు పట్టే అవకాశం ఉంది. గోస్తనీ నది పరివాహక



ప్రాంతం పరిధిలో దాదాపు మూడు గ్రామాల్లో కూడా ఇదే విధమైన చర్యలు చేపడుతున్నారు. ముఖ్యంగా బురదనీరు రాకుండా తగిన చర్యలు చేపడుతున్నారు.

### బాధిత రైతులకు



## పంటల బీమా ప్రశ్నార్థకం

**అమరావతి, పతాకం న్యూస్:** పంటల బీమాకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కూడబలుక్కొని గండి కొట్టాయి. మోడీ సర్కార్ క్రాప్ ఇన్సూరెన్సును రైతుల అభీష్టానికే (ఐచ్ఛికం) వదిలేయగా, టిడిపి కూటమి ప్రభుత్వం అంతకు ముందు వరకు ఉన్న ఉచిత పంటల బీమాను ఎత్తేసి రైతులే తమ వాటా ప్రీమియాన్ని చెల్లించుకోవాలని చెప్పింది. 'డబుల్ 'ఇంజిన్' సర్కార్ విధానం మొంథా తుపాన్ సృష్టించిన విలయానికి లక్షల ఎకరాల్లో పంట నష్టాలను చవిచూసిన రైతులకు అందాల్సిన కొద్దిపాటి బీమాకు దూరం చేసింది. ఖరీఫ్లో వ్యవసాయ, ఉద్యానవన పంటలన్నీ కలుపుకొని కోటి ఎకరాలకు పైగా రైతులు సాగు చేయగా అక్టోబర్ చివరాఖరుకు దిగుబడి ఆధారిత (ఫసల్), వాతావరణ ఆధారిత.. రెండు బీమా పథకాల్లో చేరిన విస్తీర్ణం 19.57 లక్షల ఎకరాలు మాత్రమే. తమ పంటలకు ఇన్సూరెన్స్ చేయించుకున్న రైతులు సుమారు ఏడున్నర లక్షల మంది. నిరుడు ఖరీఫ్లో రెండు బీమా పథకాలూ కలిపి 71 లక్షల ఎకరాలు బీమా కిందికి వచ్చాయి. దాదాపు 32 లక్షల మంది రైతులు తమ పంటలకు బీమా చేయించుకున్నారు. గత ఖరీఫ్ కంటే ఈ ఖరీఫ్ లో భారీగా బీమా చేయించిన విస్తీర్ణం, రైతుల సంఖ్య తగ్గడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిర్వాకమే కారణం సమగ్రం అన్నారు! కూటమి ఎన్నికల మేనిఫెస్టోలో తాము అధికారంలోకొస్తే రైతులు, కౌలు రైతులందరినీ ఆదుకునేలా సమగ్ర పంటల బీమా తీసుకొస్తామని హామీ ఇచ్చింది. తర్జన భర్జనల అనంతరం వైసిపి హయాంలో మోడీ సర్కార్ ఒత్తిడితో ప్రవేశపెట్టిన కేంద్ర పథకాలకే జై కొట్టింది. అప్పటి వరకు రైతులు చెల్లించాల్సిన ప్రీమియాన్ని రాష్ట్ర ప్రభుత్వం చెల్లించగా, ఆ విధానానికి స్వస్తి పలికి రైతులనే కట్టుకోమంది. మరోవైపు కేంద్ర ప్రభుత్వం బీమాను రైతుల ఇష్టాయిష్టాలకే వదిలేసింది. అంతకుముందు వరకు బ్యాంకుల్లో పంట రుణాలు తీసుకునే రైతులకు బీమా తప్పనిసరి. బ్యాంకులే ఆ పని చేసేవి. మోడీ ప్రభుత్వం ఆ విధానాన్ని ఎత్తేసింది. రైతులు తమ సమ్మతి తెలిపితేనే బ్యాంకులు పంటలకు బీమా చేయాలంది. తామే ప్రీమియం కట్టుకోవాల్సి రావడంతో, అసలే సాగు గిట్టుబాటుకాక ఆర్థిక సంక్షోభంలో ఉన్న రైతులు, కౌలు రైతులు బీమా జోలికి వెళ్లడానికి సాహసించలేదు. 2025 ఖరీఫ్లో ఫసల్ బీమా కోసం నోటిఫై చేసిన 26 జిల్లాల్లో కొన్ని పంటలను ఎంపిక చేశారు. సీజన్ ముగిసే సమయానికి రైతుల నుంచి 12 లక్షల వరకు దరఖాస్తులందాయి. వాటిలో 4.52 లక్షల మంది రైతులు తమ వాటా ప్రీమియాన్ని చెల్లించి బీమా పథకంలో చేరారు. వాతావరణ ఆధారిత బీమా కోసం 20 జిల్లాలను నోటిఫై చేయగా 7.30 లక్షల మంది రైతుల నుంచి దరఖాస్తులందాయి. వారిలో 3 లక్షల మంది తమ వాటా ప్రీమియం చెల్లించి 11.17 లక్షల ఎకరాలకు బీమా చేయించుకున్నారు. కేంద్రం నిధులివ్వలేదు 2024 ఖరీఫ్ సమయంలో 'డబుల్ ఇంజిన్' సర్కారే అధికారంలో ఉంది. సీజన్ ముగిసి ఏడాదవుతున్నా ఫసల్ బీమా ప్రీమియంలో కేంద్రం తన వాటాగా చెల్లించాల్సిన నిధులివ్వకుండా పెండింగ్ పెట్టింది. రైతులు తమ వాటా కింద రూ.60.19 లక్షలు చెల్లించగా, రాష్ట్ర ప్రభుత్వం తన వాటా కింద రూ.304 కోట్లు చెల్లించింది. కేంద్రం తన వాటా కింద రూ.304 కోట్లు ఇవ్వాల్సి ఉండగా కేవలం రూ.50 కోట్లే ఇచ్చింది. ఇన్సూరెన్స్ కంపెనీలకు ఫసల్ బీమా కింద రూ.355.95 కోట్లు ప్రీమియం చెల్లించగా, ఇప్పటి వరకు 82,320 మంది రైతులకు రూ.8.53 కోట్లు మాత్రమే పరిహారం సెటిల్ చేశాయి. 2024 ఖరీఫ్లో వాతావరణ ఆధారిత బీమా కింద కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రూ.739 కోట్లు ఇన్సూరెన్స్ కంపెనీలకు చెల్లించగా ఇప్పటి వరకు రైతులకు ఒక్క రూపాయి పరిహారం రాలేదు. కేంద్రం తన వాటా ప్రీమియం నిధులు ఇవ్వకపోయినా, ఇన్సూరెన్స్ కంపెనీలు రైతులకు క్లెయిములు పరిష్కారం చేయకపోయినా టిడిపి కూటమి సర్కార్ గమ్మనుంది. నిరుడు బుడమేరు వరదలు, భారీ వర్షాలు, కరువు వచ్చినా రైతులకు బీమా ఆసరా కాలేదు. ఉచిత బీమా ఉన్నప్పుడే పరిస్థితి అంత దారుణంగా ఉంటే, ఉచిత బీమా లేని ఈ ఖరీఫ్ మొంథా, ఇతర విపత్తుల బాధిత రైతులకు బీమా పరిస్థితి మరింత దారుణంగా తయారైంది.

## మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన అజారుద్దీన్



**హైదరాబాద్, పతాకం న్యూస్:** భారత క్రికెట్ జట్టు మాజీ కెప్టెన్, కాంగ్రెస్ సీనియర్ నేత మహమ్మద్ అజారుద్దీన్ తెలంగాణ రాష్ట్ర మంత్రిగా ప్రమాణస్వీకారం చేశారు. రాజ్‌భవన్‌లోని దర్బార్ హాలులో జరిగిన కార్యక్రమంలో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఆయనతో మంత్రిగా ప్రమాణస్వీకారం చేయించారు. అల్లా పేరు మీద అజారుద్దీన్ ప్రమాణం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో ఈ కార్యక్రమం నిరాడంబరంగా జరిగింది. ఈ కార్యక్రమానికి సీఎం రేవంత్ రెడ్డితో పాటు స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, దామోదర రాజనర్సింహ, తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస రెడ్డి, ఇతర కేబినెట్ సహచరులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, డీజీపీ జితేందర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రమాణస్వీకారం పూర్తయిన అనంతరం గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఇతర మంత్రులు, నేతలు అజారుద్దీన్‌కు శుభాకాంక్షలు తెలిపారు. సరిగ్గా మధ్యాహ్నం 12:25 గంటలకు ప్రారంభమైన ఈ కార్యక్రమం కేవలం 9 నిమిషాల్లోనే ముగియడం గమనార్హం. మరోవైపు, అజారుద్దీన్ కు ఏ శాఖ కేటాయిస్తారనే విషయం ఆసక్తిని రేకెత్తిస్తోంది.

# బరువు తగ్గాలనుకుంటున్నారా?

బరువు తగ్గటమనేది అంత త్వరగా సాధ్యమయ్యేది కాదు. దీనికి కాస్త సమయం పడుతుంది. డైటింగ్, చక్కటి పోషకాహారం తీసుకోవడం, వ్యాయామ నియమాలను పాటించటం అత్యవసరం. అధిక బరువుతో డయాబెటిస్, హైబీపీ వంటి దీర్ఘకాల సమస్యల ముప్పు పెరగడంతో పాటు కొన్నిరకాల క్యాన్సర్లూ తలెత్తొచ్చని నిపుణులు చెబుతున్నారు. వయసు మీద పడుతున్నప్పుడు చురుకుదనమూ తగ్గుతుందని పేర్కొంటున్నారు. అందుకే బరువును అదుపులో ఉంచుకోవాలని సలహా ఇస్తున్నారు. అలాగని మరీ త్వరగా బరువు తగ్గటమూ మంచిది కాదంటున్నారు. దీనికీ ఒక పద్ధతి ఉందని సూచిస్తున్నారు. మరి, అదెంటో ఇప్పుడు తెలుసుకుందాం!



శరీరానికి అవసరమైన దానికంటే ఎక్కువ కేలరీలు తీసుకోవడం వల్ల అదనపు శక్తి కొవ్వుగా మారి, బరువు పెరగడానికి దారితీస్తుందని నిపుణులు చెబుతున్నారు. సమతులాహారం తినకపోవటం, నిద్రలేమి, తగినంత శ్రమ చేయకపోవటం వంటి రకరకాల అంశాలు దీనికి కారణమవుతుంటాయని అంటున్నారు. అలాగే, బరువు పెరగటంలో కొన్ని రకాల జన్యువులు, మందులూ దీనికి దోహదం చేయొచ్చని పేర్కొంటున్నారు. కాబట్టి, వీటన్నింటినీ దృష్టిలో పెట్టుకోవటం ఎంతైనా అవసరమని సూచిస్తున్నారు. ఈ క్రమంలో ఆరోగ్యకరమైన జీవనశైలితో బరువును అదుపులో పెట్టుకోవటం పెద్ద కష్టమేమీ కాదని, చిన్న చిన్న మార్పులే పెద్ద ప్రభావాన్ని చూపుతాయని వెల్లడిస్తున్నారు.

లెక్క ప్రకారం : శరీర ఎత్తు, బరువుల నిష్పత్తి ఆధారంగా బరువును లెక్కిస్తారు. ఇది 18.5-24.9లోపు ఉండటం మంచిదని, 25 నుంచి 29.6 మధ్యలో ఉంటే అధిక బరువుగా.. 30, అంతకన్నా ఎక్కువుంటే ఊబకాయంగా పరిగణిస్తారని అధ్యయనం పేర్కొంది. బరువును లెక్కించటానికి తేలికైన, సత్వర మార్గమే అయినప్పటికీ, ఇందులో కొవ్వు మోతాదు కచ్చితంగా తెలియదంటున్నారు నిపుణులు. శరీరంలోని నీరు, కండరాలు, ఎముకల బరువులన్నీ బీఎంఐలో కలిసే ఉంటాయని చెబుతున్నారు. వాస్తవానికి, ఎక్కువ ప్రమాదం అధిక కొవ్వుతోనే అని తెలియజేస్తున్నారు. దీని మూలంగా %దీవీ×% పెరిగినట్టయితే నెమ్మదిగా, వారానికి 450 నుంచి 900 గ్రాముల వరకు తగ్గించుకునే ప్రయత్నం చేయాలని సూచిస్తున్నారు. కొందరు త్వరగా బరువు తగ్గటం మంచిదని అనుకుంటారు. కానీ, ఎంత త్వరగా తగ్గితే అంతే వేగంగా పెరిగే ప్రమాదముంటుందని వివరిస్తున్నారు. నెమ్మదిగా, క్రమంగా తగ్గే బరువు స్థిరంగా కొనసాగుతూ వస్తుందని పేర్కొంటున్నారు.

బరువు తగ్గటానికి.. ఆహారం ద్వారా లభించే కేలరీలను తగ్గించుకోవటంతో పాటు కేలరీలు ఎక్కువ ఖర్చయ్యేలా శారీరక శ్రమ చేయటం తప్పనిసరంటున్నారు నిపుణులు. రోజులో శరీరం ఖర్చు చేసే కేలరీల కన్నా సుమారు 500 తక్కువ కేలరీలు తీసుకుంటే బరువు తగ్గుతారని నిపుణులు సూచిస్తున్నారు. దీంతో వారానికి సుమారు 900 గ్రాముల బరువు తగ్గే అవకాశముందని చెబుతున్నారు. కాబట్టి కేలరీలు ఎక్కువగా ఉండే పదార్థాలు, సంతృప్త కొవ్వు పదార్థాలు, వనస్పతి వంటి ట్రాన్స్‌ఫ్యాట్స్ తగ్గించుకోవాలని సలహా ఇస్తున్నారు. రోజూ రకరకాల కూరగాయలు, పండ్లు, పొట్టుతీయని ధాన్యాలు, వెన్న తీసిన పాలు, పాల పదార్థాలు.. మాంసాహారులైతే చికెన్, చేపల వంటివన్నీ సమపాళ్లలో తీసుకోవటం ముఖ్యమంటున్నారు నిపుణులు. మన ఇష్టాయిష్టాలకు అనుగుణంగా ఆయా పదార్థాలను ఎంచుకుంటే మధ్యలో కట్టు తప్పకుండా చూసుకోవచ్చని సూచిస్తున్నారు. శారీరక శ్రమను పెంచడం, ఆహారపు అలవాట్లను మార్చడం ద్వారా కేలరీలు తీసుకోవడం తగ్గించుకోవాలని అధ్యయనం పేర్కొంది.ఈ క్రమంలో కేలరీలను లెక్కించుకొని తినటం ఎలా సాధ్యమని చాలామంది అనుకుంటారు. కానీ, మితంగా తినేలా చూసుకుంటే చాలావరకు కేలరీలను తగ్గించుకోవచ్చని నిపుణులు చెబుతున్నారు. చిన్న పళ్లాన్ని ఎంచుకుంటే వడ్డించుకునే పదార్థాల పరిమాణమూ తగ్గుతుందంటున్నారు. అలాగే ఆహారాన్ని పూర్తిగా నములుతూ, ఆస్వాదిస్తూ తినటం మంచిదని, గబగబా మింగేస్తే కడుపు నిండిన విషయం మెదడుకు తెలియదని పేర్కొంటున్నారు. దీంతో మరింత ఎక్కువ తినే ప్రమాదముందని హెచ్చరిస్తున్నారు.

క్రమం తప్పకుండా శారీరక శ్రమ చేయడం వల్ల బరువు, రక్తపోటు, ఒత్తిడి తగ్గుతుందని అధ్యయనం పేర్కొంది. గుండె, శ్వాస వేగాలను పెంచే వ్యాయామాలైతే మంచిదని నిపుణులు చెబుతున్నారు. వేగంగా నడవటం, ఈత కొట్టటం, డ్యాన్స్ చేయటం వంటివన్నీ బరువు తగ్గడానికి దోహదం చేస్తాయంటున్నారు. ఎంత మంచివైనా వ్యాయామాలను ఒకేసారి వేగంగా చేయకూడదని, క్రమంగా వేగం పెంచుకుంటూ రావాలని సూచిస్తున్నారు. బద్ధకంగా కూర్చోవటానికి బదులు తేలికైన వ్యాయామాలైనా చేయాలని, వీటితోనూ కేలరీలు ఖర్చవుతాయని పేర్కొంటున్నారు. లిఫ్టుకు బదులు మెట్లు ఎక్కటం, అప్పుడప్పుడూ లేచి కాసేపు నడవటం వంటి చిన్న మార్పులైనా మంచి ఫలితం చూపిస్తాయని సలహా ఇస్తున్నారు.

## ముఖంపై నల్లమచ్చలు తగ్గేందుకు

# విటమిన్ సి సీరమ్ రాయాలా?



ముఖంపై నల్ల మచ్చలు కనిపిస్తే చాలా మంది ఇబ్బందిగా ఫీల్ అవుతారు. వాటిని పోగొట్టు కునేందుకు చాలా ప్రయత్నాలు చేస్తారు. అలాంటివాటిలో విటమిన్ సి వాడడం ఒకటి. దీనిని వాడడం వల్ల నేచురల్‌గానే ముఖంపై నల్ల మచ్చలు తగ్గుతాయి. అయితే, మనకి విటమిన్ సి ట్యాబ్లెట్స్, సీరమ్ రెండు రూపాల్లో దొరుకుతుంది. మరి ఏం వాడితే రిజల్ట్ బాగుంటుందో తెలుసుకోండి. ఆ విధంగా ఫాలో అయితే మొటిమలు, మొటిమల మచ్చలు తగ్గడమే కాకుండా, స్కిన్ మెరుస్తుంది కూడా. మొటిమలు, మొటిమల మచ్చలు చాలా కామన్ ప్రాబ్లమ్. కానీ, వీటిని తగ్గించుకునేందుకు మనం ఎన్నోప్రయత్నాలు చేస్తాం. కారణం, మచ్చల్లేని చర్మమంటే చాలా మందికి ఇష్టం. కాబట్టి, చర్మంపై మచ్చల్ని దూరం చేసుకునేందుకు రకరకాల ఫేస్‌ప్యాక్స్, మాస్క్ అలా ట్రై చేస్తుంటాం. వీటిలో విటమిన్ సి కూడా ఒకటి. దీనిని వాడడం వల్ల చర్మ రంగు మెరవడమే కాకుండా మచ్చలు, హైపర్ పిగ్మంటేషన్ వంటివి కూడా తగ్గుతాయి. అయితే, విటమిన్ సి ట్యాబ్లెట్స్ తీసుకున్నా, సీరమం వాడినా సమస్య తగ్గుతుందా, అసలు నల్ల మచ్చలు తగ్గేందుకు ట్యాబ్లెట్స్, సీరమ్ రెండింటిలో ఏది మంచిది? ఇలాంటి కన్‌ఫ్యూజన్‌లో ఉంటారు చాలా మంది. దీనికోసం ఎక్స్‌పర్ట్స్ ఏం చెబుతున్నారో తెలుసుకోండి. ఫేమస్ డెర్మటాలజిస్ట్ అంకుర్ సరిన్ తన ఇన్‌స్టాగ్రామ్ అకౌంట్‌లో ఓ వీడియోని షేర్ చేశారు. విటమిన్ సి శరీరానికి ముఖ్య పోషకం. దీని వల్ల కొల్లాజెన్ ఉత్పత్తి అవుతుంది. చర్మాన్ని దృఢంగా, ఆరోగ్యంగా ఉంచడమే కాకుండా ఇమ్యూనిటీని పెంచుతుంది. దీంతో పాటు చర్మంపై మచ్చల్ని తగ్గించి, మెరుపుని అందిస్తుంది. డాక్టర్ ప్రకారం విటమిన్ సి మంచిదే. అయితే, దానిని మనం ట్యాబ్లెట్‌లా తీసుకుంటే కొద్దిగా మాత్రమే లాభం ఉంటుంది. అధ్యయనాల ప్రకారం, విటమిన్ సి ట్యాబ్లెట్స్ తీసుకుంటే అందులో 2 శాతం మాత్రమే చర్మానికి అందుతుంది. మిగతాది శరీరంలో వివిధ పనులకి ఉపయోగపడుతుంది. కాబట్టి, మచ్చలు తగ్గి మెరుపు పొందడానికి ట్యాబ్లెట్స్ వాడడం వల్ల అంతగా ఉపయోగం ఉండదు. మీరు విటమిన్ సి వాడితే దాని ఎఫెక్ట్ త్వరగా తెలుస్తుంది. సీరమ్ చర్మంపై పొరల్లోకి లోతుగా చొచ్చుకుపోయి అక్కడ నుండి మచ్చలు, మొటిమల్ని తగ్గించి స్కిన్‌ని బ్రైట్‌గా మారుస్తుంది. మొటిమల తాలుకూ మచ్చలు త్వరగా తగ్గి పిగ్మెంటేషన్ కూడా దూరమవుతుంది. పైగా చర్మ రంగు పెరుగుతుంది. విటమిన్ సి సీరమ్ మరింత ఎఫెక్టివ్‌గా వర్క్ చేయాలంటే విటమిన్ ఇ, ఫెరులిక్ యాసిడ్‌తో కలిపి అప్లై చేయొచ్చు. దీని వల్ల మంచి రిజల్ట ఉంటుంది. ఇలా చేస్తే త్వరగా మచ్చలు తగ్గుతాయి. చర్మ కాంతి పెరుగుతుంది. వీటిని వాడే ముందు నేరుగా రాయకుండా ప్యాచ్ టెస్ట్ చేయడం మంచిది. దీని వల్ల ఆ ప్రోడక్ట్ మనకి పడుతుందో లేదో తెలుస్తుంది.

# జిన్‌పింగ్‌తో ట్రంప్ భేటీ



**దక్షిణ కొరియా:** అమెరికా అధ్యక్షులు డోనాల్డ్ ట్రంప్ దక్షిణ కొరియాలోని బుసాన్‌లో చైనా అధ్యక్షులు జి జిన్‌పింగ్‌తో సమావేశమయ్యారు. ఆసియా-పసిఫిక్ ఆర్థిక సహకార (అపెక్) సదస్సుకు హాజరైన ఇరువురు నేతలు తమ ద్వైపాక్షిక సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఈ సమావేశాన్ని 'అద్భుతమైన విజయం'గా ట్రంప్ అభివర్ణించారు. జిన్‌పింగ్ ఓ శక్తివంతమైన దేశానికి బ్రహ్మాండమైన నాయకుడని కొనియాడారు. వచ్చే ఏడాది ఏప్రిల్‌లో చైనాలో పర్యటిస్తానని చెప్పారు. ఈ సమావేశం సందర్భంగా చైనా నుంచి అమెరికాకు రేర్ ఎర్త్స్ ఎగుమతులపై ఏడాది కాలానికి సంబంధించి ఒప్పందం కుదిరింది. అమెరికా నుంచి సోయాబీన్‌ను తక్షణమే కొనుగోలు చేసేందుకు చైనా అంగీకరించింది. అదే విధంగా ఫెంటానిల్ సంబంధమైన సుంకాలను తగ్గించే విషయంపై కూడా అంగీకారం కుదిరింది. ఫెంటానిల్ తయారీకి ఉపయోగించే రసాయనాలను చైనా విక్రయిస్తున్నందుకు అమెరికా ఈ ఏడాది ప్రారంభంలో 20 శాతం సుంకాన్ని విధించింది. ఇప్పుడు దానిని 10 శాతానికి తగ్గించడానికి ట్రంప్ అంగీకరించారు. దీంతో చైనాపై విధించిన మొత్తం సుంకాల రేటు 57 శాతం నుంచి 47 శాతానికి తగ్గుతుంది. జిన్‌పింగ్‌తో సమావేశం ముగిసిన తర్వాత ట్రంప్ ఎయిర్ ఫోర్స్ వన్ విమానంలో వాషింగ్టన్ బయలుదేరారు. విమానంలో ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ చైనాపై విధించిన సుంకాలను తగ్గిస్తానని తెలిపారు. సమావేశానికి మీ రేటింగ్ ఎంత అని విలేకరులు ప్రశ్నించగా 'సున్నా నుంచి పది వరకూ ఉండే స్కేలులో పది ఉత్తమమైనది. అయితే జిన్‌పింగ్‌తో జరిపిన సమావేశానికి నేను 12 రేటింగ్ ఇస్తాను' అని చెప్పారు. ఏప్రిల్‌లో తాను చైనా వెళతానని, కొంతకాలం తర్వాత జిన్‌పింగ్ అమెరికా వస్తారని అన్నారు. చైనాకు మరిన్ని అధునాతన కంప్యూటర్ చిప్‌లను ఎగుమతి చేసే విషయంపై కూడా తాము చర్చించామని తెలిపారు. త్వరలోనే చైనాతో వాణిజ్య ఒప్పందంపై సంతకాలు చేసే అవకాశం ఉన్నదని చెప్పారు. ఈ ఒప్పందం విషయంలో రెండు దేశాల మధ్య పెద్దగా అడ్డంకులు లేవని అన్నారు. ఇంధన ఒప్పందంపై రెండు దేశాల అధికారులు త్వరలోనే సమావేశమై చర్చలు జరుపుతారని తెలిపారు. అమెరికా నుంచి ఇంధనాన్ని కొనుగోలు చేసేందుకు చైనా అంగీకరించిందని చెప్పారు. రేర్ ఎర్త్స్ అంశం పరిష్కారం అయిందని, చైనా నుంచి వీటి ఎగుమతులకు ఇక ఎలాంటి అవరోధాలు ఉండవని అన్నారు.

# అమరావతిలో మెగా రైల్వే టెర్మినల్

## 8 ప్లాట్‌ఫామ్స్, 6 పిట్ లైన్లతో నిర్మాణం



**అమరావతి, పతాకం న్యూస్:** రైల్వే శాఖ అమరావతిలో మెగా కోచింగ్ టెర్మినల్ నిర్మాణానికి సన్నాహాలు ప్రారంభించింది. భవిష్యత్‌లో రాజధాని మీదుగా పెద్ద ఎత్తున రైళ్ల రాకపోకలు సాగనున్నందున, 8 ప్లాట్‌ఫాంలతో ఈ టెర్మినల్‌ను రూపుదిద్దుకోనుంది. రైళ్ల నిర్వహణకు అవసరమైన సదుపాయాలకోసం ప్రత్యేక పిట్ లైన్లను కూడా ఏర్పాటు చేయనున్నారు. విజయవాడ స్టేషన్‌పై ఉన్న ఒత్తిడి తగ్గించేందుకు గన్నవరం టెర్మినల్ అభివృద్ధికి కూడా చర్యలు తీసుకుంటున్నారు. అదే విధంగా విజయవాడ, గుంటూరు స్టేషన్ల విస్తరణకు ప్రణాళిక సిద్ధమైంది.

రాజధాని మీదుగా ఎర్రుపాలెం-నంబూరు మధ్య 56 కి.మీ. పొడవున కొత్త రైల్వే లైన్ నిర్మాణం జరుగుతోంది. ఈ మార్గంలో అమరావతిని ప్రధాన స్టేషన్‌గా రూపొందించి, దానిని మెగా కోచింగ్ టెర్మినల్‌గా అభివృద్ధి చేస్తారు. 'కోచింగ్ టెర్మినల్' అంటే ఒక స్టేషన్ నుంచి ప్రయాణికుల కోచ్‌లతో రైళ్లు బయలుదేరి, అక్కడే వాటి ప్రయాణం ముగిసే స్టేషన్. అటువంటి రైళ్ల కోచ్‌ల నిర్వహణ పనులు కూడా అక్కడే జరుగుతాయి. అమరావతిలో కూడా ఇటువంటి టెర్మినల్ నిర్మించనున్నారు.

ఈ టెర్మినల్‌లో 8 రైల్వే లైన్లు, 8 ప్లాట్‌ఫాంలు నిర్మించనున్నారు. ఒక్కో ప్లాట్‌ఫాంపై 24 ఎల్‌హెచ్‌బీ కోచ్‌ల రైళ్లు నిలిపేలా సదుపాయాలు కల్పిస్తారు. ఈ స్టేషన్ 120 రైళ్ల రాకపోకలకు తగిన సామర్థ్యం కలిగి ఉంటుంది. రైళ్ల నిర్వహణ కోసం 6 పిట్ లైన్లు నిర్మించనున్నారు. వాటిలో ఒకటి ప్రత్యేకంగా వందే భారత్ రైలు కోసం ఉంటుంది. ఈ టెర్మినల్ కోసం మొత్తం 300 ఎకరాల భూమిని రైల్వే శాఖ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరింది.

గన్నవరం మెగా కోచింగ్ టెర్మినల్: గన్నవరం రైల్వే స్టేషన్‌ను విజయవాడకు ప్రత్యామ్నాయంగా అభివృద్ధి చేస్తున్నారు. ప్రస్తుతం మూడు ప్లాట్‌ఫాంలు ఉన్న ఈ స్టేషన్‌లో భవిష్యత్‌లో 10 ప్లాట్‌ఫాంలు, 10 రైల్వే లైన్లు ఏర్పాటు చేయనున్నారు. సికింద్రాబాద్ స్టేషన్‌పై ఒత్తిడి తగ్గించేందుకు చర్లపల్లి వద్ద టెర్మినల్‌ను అభివృద్ధి చేసినట్టే, గన్నవరం టెర్మినల్‌ను కూడా మెగా స్థాయిలో నిర్మించనున్నారు. ఈ టెర్మినల్ నుంచి 205 రైళ్ల రాకపోకలు జరగనున్నాయి. రైళ్ల నిర్వహణకు వీలుగా 4 పిట్ లైన్లు నిర్మిస్తారు. ఈ మెగా టెర్మినల్‌కి 143 ఎకరాల భూమిని రైల్వే శాఖ కోరింది.

విజయవాడ రైల్వే స్టేషన్ విస్తరణ: ప్రస్తుతం విజయవాడ స్టేషన్ ద్వారా రోజుకు సుమారు 200 రైళ్లు రాకపోకలు సాగిస్తున్నాయి. దీన్ని 300 రైళ్ల సామర్థ్యానికి పెంచే ప్రణాళిక ఉంది. ఇప్పుడున్న 1, 2, 3 ప్లాట్‌ఫాంల లైన్లు చిన్నవిగా ఉండటంతో, పెద్ద రైళు (28 ఎల్‌హెచ్‌బీ లేదా 24 ఐసీఎఫ్ కోచ్‌లు) ఆగడానికి ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఈ కారణంగా ఆ లైన్లను విస్తరించనున్నారు. ఇక రిసెప్షన్ సిగ్నల్ నుంచి రైళ్లు ప్రస్తుతం గంటకు 15 కి.మీ వేగంతో మాత్రమే స్టేషన్‌లోకి వస్తున్నాయి. అభివృద్ధి అనంతరం 40-50 కి.మీ వేగంతో స్టేషన్‌లోకి వచ్చి ఆగేలా మార్పులు చేయనున్నారు.

గుంటూరులో అదనపు ప్లాట్‌ఫాం: గుంటూరు రైల్వే స్టేషన్‌లో ప్రస్తుతం 7 ప్లాట్‌ఫాంలు ఉన్నాయి. అదనంగా మరో ప్లాట్‌ఫాంను నిర్మించనున్నారు. ప్రస్తుతం ఈ స్టేషన్‌లో 120 రైళ్ల రాకపోకలు జరుగుతున్నాయి. విస్తరణ తర్వాత 170 రైళ్ల సామర్థ్యానికి చేరుకుంటుంది.




# హర్మన్‌ప్రీత్ సేన రికార్డు ఛేదన

## ఆస్ట్రేలియాపై గెలుపుతో ఫైనల్‌కు భారత్

ఐసిసి మహిళల వన్డే ప్రపంచకప్‌లో టీమిండియా అమ్మాయిలు నయా చరిత్ర లిఖించారు. 339 పరుగుల భారీ లక్ష్యాన్ని ఛేదించి చరిత్ర పుటల్లోకెక్కారు. ఆ లక్ష్యం ఛేదించింది ఆషామాషీ జట్టుపై ఏమీ కాదు.. ఏడుసార్లు వన్డే ప్రపంచకప్ విజేత, డిఫెండింగ్ ఛాంపియన్‌గా బరిలోకి దిగిన ఆస్ట్రేలియాపై కావడం మరో విశేషం. తొలుత బ్యాటింగ్‌కు దిగిన ఆస్ట్రేలియా జట్టును టీమిండియా బౌలర్లు కట్టడి చేయలేకపోయారు. లిచ్‌ఫీల్డ్(119) సెంచరీకి తోడు, అలీసా పెర్రీ(77), గార్డినర్(63) అర్ధసెంచరీలతో రాణించారు. దీంతో ఆ జట్టు 49.5ఓవర్లలో 338 పరుగుల భారీ స్కోర్ చేసింది. ఆ లక్ష్యాన్ని టీమిండియా ఛేదిస్తుందా..? అనే అభిమానుల ఆశలను పటాపంచలు చేస్తూ హర్మన్‌ప్రీత్ సేన మరో 9బంతులు మిగిలి ఉండగానే 5వికెట్లు నష్టపోయి 341పరుగులు చేసి ఫైనల్లోకి దూసుకెళ్లింది. టీమిండియా గెలుపులో జెమీమా రోడ్రిగ్స్(127నాటౌట్) సెంచరీకి తోడు కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్(89) అర్ధసెంచరీతో మెరిసింది. వీరిద్దరూ 3వ వికెట్‌కు 167పరుగులు జతచేసి గెలుపుకు బాటలు వేశారు. ధాటిగా ఆడే క్రమంలో హర్మన్‌ప్రీత్ ఔటైనా.. దీప్తి శర్మ(24), రీచా ఘోష్(26) సహకారంతో జెమీమా రోడ్రిగ్స్ టీమిండియాకు చిరస్మరణీయ విజయాన్ని అందిం చింది. దీంతో భారత మహిళలజట్టు మూడోసారి ఐసిసి వన్డే ప్రపంచకప్ ఫైనల్‌కు చేరింది. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ రోడ్రిగ్స్‌కు లభించగా.. నవంబర్ 2న ఫైనల్ మ్యాచ్ జరగనుంది. వన్డే ప్రపంచకప్ ఛేదనలో జెమీమా రోడ్రిగ్స్ రికార్డుపుటల్లో కెక్కింది. ఛేదనలో భాగంగా భారత్ తరఫున అత్యధిక పరుగులు కొట్టిన తొలి బ్యాటర్‌గా నిలువగా.. ప్రపంచకప్‌లో స్కీవర్ బ్రంట్ (148నాటౌట్) తర్వాత అత్యధిక పరుగులు కొట్టిన రెండో బ్యాటర్‌గా నిలిచింది. అంతకుముందు తొలిగా బ్యాటింగ్‌కు దిగిన ఆస్ట్రేలియా ఓపెనర్ ఫొబే లిచ్‌ఫీల్డ్(119) శతకానికి తోడు అలీసా



పెర్రీ(77), అష్ గార్డ్‌నర్ (63) అర్ధసెంచరీలతో ఆదుకున్నారు. టాస్ గెలిచి బ్యాటింగ్‌కు దిగిన ఆసీస్‌కు ఆదిలోనే కెప్టెన్ అలీసా హేలీ(5) వికెట్ కోల్పోయింది. లిచ్‌ఫీల్డ్, పెర్రీ 155 పరుగుల భారీ భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. చివర్లో గార్డినర్(63) దూకుడుగా ఆడడంతో ఆస్ట్రేలియా 49.5 ఓవర్లలో 338 పరుగులకు ఆలౌటైంది. శ్రీచరణి, దీప్తికి రెండేసి, క్రాంతి గాడ్, అమన్‌జోత్, రాధా యాదవ్‌కు ఒక్కో వికెట్ దక్కాయి.

# రెండో టీ20 మ్యాచ్‌లో టీమిండియా ఓటమి



మెల్‌బోర్న్ వేదికగా ఆస్ట్రేలియాతో జరిగిన రెండో టీ20 మ్యాచ్‌లో భారత జట్టు ఓటమిపాలైంది. బ్యాటర్ల వైఫల్యం కారణంగా మొదట స్వల్ప స్కోరుకే పరిమితమైన టీమిండియా, ఆ తర్వాత బౌలింగ్‌లోనూ ప్రభావం చూపలేకపోయింది. ఫలితంగా ఆస్ట్రేలియా 4 వికెట్ల తేడాతో విజయం సాధించింది. 126 పరుగుల లక్ష్య ఛేదనను 13.2 ఓవర్లలో పూర్తి చేసింది. ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన ఆస్ట్రేలియా బౌలింగ్ ఎంచుకుంది. బ్యాటింగ్‌కు దిగిన భారత్‌కు ఆరంభంలోనే గట్టి దెబ్బ తగిలింది. టాపార్డర్ బ్యాటర్లు పూర్తిగా చేతులెత్తేశారు. శుభ్‌మన్ గిల్ (5), సంజూ శాంసన్ (2), కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ (1), తిలక్ వర్మ (0) స్వల్ప స్కోర్లకే పెవిలియన్ చేరారు. ఈ దశలో క్రీజులో నిలిచిన అభిషేక్ శర్మ (37 బంతుల్లో 68బీ 8 ఫోర్లు, 2 సిక్సర్లు) ఆకాశమే హద్దుగా చెలరేగాడు. ఒకవైపు వికెట్లు పడుతున్నా, ఏమాత్రం భయపడకుండా దూకుడుగా ఆడి స్కోరు బోర్డును ముందుకు నడిపించాడు. అతనికి చివర్లో హర్షిత్ రాణా (35) నుంచి కొంత సహకారం లభించింది. భారత్ 18.4 ఓవర్లలో 125 పరుగులకు ఆలౌట్ అయింది. ఆసీస్ బౌలర్లలో హేజిల్‌వుడ్ కేవలం 13 పరుగులిచ్చి 3 వికెట్లతో భారత పతనాన్ని శాసించగా, నాథన్ ఎల్లిస్, జేవియర్ బార్ట్ లెట్ చెరో రెండు వికెట్లు పడగొట్టారు. 126 పరుగుల స్వల్ప లక్ష్య ఛేదనలో ఆస్ట్రేలియాకు ఓపెనర్లు అదిరిపోయే ఆరంభాన్నిచ్చారు.




# రష్మిక మందన్నకు మరో హిట్..



పాన్ ఇండియా హీరోయిన్ రష్మిక మందన్న మరో హిట్ సినిమాను తన ఖాతాలో వేసుకుంది. బాలీవుడ్ నటుడు ఆయుష్మాన్ ఖురానా, రష్మిక జంటగా నటించిన హారర్ కామెడీ చిత్రం 'థమ్మా' బాక్సాఫీస్ వద్ద మంచి వసూళు సాధిస్తోంది. సెప్టెంబర్ 21న థియేటర్లలో విడుదలైన ఈ సినిమా, 100 కోట్ల క్లబ్ లో చేరింది. ట్రేడ్ వర్గాల సమాచారం ప్రకారం, 9వ రోజు (అక్టోబర్ 29న) ఈ చిత్రం రూ. 3.25 కోట్లు వసూలు చేసింది. దీంతో సినిమా మొత్తం వసూళ్లు రూ. 104.60 కోట్లకు చేరాయి. రెండో బుధ వారం హిందీలో ఈ చిత్రానికి 10.10% ఆక్యుపెన్సీ నమోదైంది. ఉదయం షోలకు 6.28% ఆక్యుపెన్సీ ఉండగా, రాత్రి షోలకు అత్యధికంగా 13.96% నమోదైనట్లు నివేదికలు చెబుతున్నాయి.

ఆదిత్య సర్పోత్దార్ దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని దినేశ్ విజన్, అమర్ కౌశిక్ మ్యాడాక్ ఫిలింస్ బ్యానర్‌పై నిర్మించారు. 'స్త్రీ', 'స్త్రీ 2', 'భేదియా', 'ముంజ్యా' చిత్రాల తర్వాత మ్యాడాక్ హారర్ కామెడీ యూనివర్స్‌లో వచ్చిన ఐదో సినిమా ఇది. ఇందులో అలోక్ గోయల్ అనే జర్నలిస్టు పాత్రలో ఆయుష్మాన్ ఖురానా నటించగా, రక్తపిశాచి (వాంపైర్) అయిన తాడక పాత్రలో రష్మిక మందన్న కనిపించింది. వీరిద్దరి మధ్య నడిచే విభిన్నమైన ప్రేమకథే ఈ సినిమా. ఈ చిత్రం తన కెరీర్‌లోని అతిపెద్ద కమర్షియల్ హిట్స్‌లో ఒకటిగా నిలవడంపై హీరో ఆయుష్మాన్ ఖురానా ఆనందం వ్యక్తం చేశారు. ముఖ్యంగా ఈ సినిమా పిల్లలను బాగా ఆకట్టుకోవడం తనను ఎంతగానో సంతోషపరిచిందని ఆయన అన్నారు. "థమ్మాలో నాకు బాగా నచ్చిన విషయం ఏంటంటే, ఇది పిల్లలకు నచ్చడం. నా కెరీర్‌లో పిల్లలు ఇష్టపడిన మొదటి సినిమా ఇదే. ఈ సినిమాలోని స్పెషల్ ఎఫెక్ట్స్, కథనం పిల్లలకు అనుకూలంగా ఉంటాయి. నా పిల్లలకు కూడా ఈ సినిమా బాగా నచ్చింది" అని తెలిపారు. ఈ చిత్రంలో పరేశ్ రావల్, నవాజుద్దీన్ సిద్ధిఖీ, ఫైసల్ మాలిక్, గీతా అగర్వాల్ శర్మ వంటి నటులు కీలక పాత్రలు పోషించారు.

# 7 నుంచి 'నెట్ ఫ్లిక్స్'లో 'బారాముల్లా'



'నెట్ ఫ్లిక్స్ ' నుంచి ఆడియన్స్ ను పలకరించడానికి ఇప్పుడు 'బారాముల్లా' సినిమా సిద్ధమవుతోంది. కశ్మీర్ లోని 'బారాముల్లా' అనే టౌనులో జరిగే కథ ఇది. ఆదిత్య సుహాస్ జంభాలే దర్శకత్వం వహించిన ఈ సినిమా, హారర్ థ్రిల్లర్ జోనర్లో నడుస్తుంది. మానవ్ కౌల్ ప్రధానమైన పాత్రను పోషించిన ఈ సినిమా నుంచి ఈ రోజు వదిలిన ట్రైలర్ ఆసక్తికరంగా దూసుకుపోతోంది. ఈ సినిమాపై అందరిలోను కుతూహలాన్ని పెంచుతోంది.

అందమైన కశ్మీర్ లోయలలో ఒక్కసారిగా అలజడి మొదలవుతుంది. 'బారాముల్లా' టౌన్ కి చెందిన పిల్లలు హఠాత్తుగా అదృశ్యమవుతూ ఉంటారు. అలా అదృశ్యమయ్యే పిల్లల సంఖ్య రోజురోజుకి పెరుగుతూ పోతుండటంతో అందరిలో ఆందోళన మొదలవుతుంది. ఈ మిస్సింగ్ కేసుల మిస్టరీని ఛేదించడానికి పోలీస్ ఆఫీసర్ రిద్వాన్ రంగంలోకి దిగు తాడు. తన సర్వీస్ లో ఎన్నో సమస్యలను పరిష్కరిస్తూ వచ్చిన ఆయనకి ఈ కేస్ సవాలు విసురుతుంది. పిల్లలు ఎలాంటి పరిస్థితులలో అదృశ్యమయ్యారు? .. ఎక్కడ అదృశ్యమయ్యారు? ఈ కేసు విషయంలో అనుమానితులు ఎవరు? ఎటువైపు నుంచి ఈ కేసు ఇన్వెస్టిగేషన్ మొదలుపెట్టాలి? అనే విషయమై ఆయన ఆలోచన చేస్తూ ఉంటాడు. ఇన్వెస్టిగేషన్ లో ఎలాంటి నిజాలు బయటపడతాయి? అతనికి ఎలాంటి అవరోధాలు ఎదురవుతాయి? వాటిని అతను ఎలా అధిగమిస్తాడు? అనేది కథ. నవంబర్ 7వ తేదీ నుంచి 'నెట్ ఫ్లిక్స్'లో ఈ సినిమా స్ట్రీమింగ్ కానుంది.






# అబద్ధాలు చెప్పే వాళ్లను చూస్తే నచ్చదు తమన్నా



ఇటీవల 'యువా'కు ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో తమన్నా మాట్లాడుతూ, "నాకు అబద్ధాలు చెప్పేవాళ్లను చూస్తే అస్సలు సహించలేను. ఏదైనా తప్పు జరిగినా, సమస్య వచ్చినా దాన్ని పరిష్కరించడానికి నేను సిద్ధంగా ఉంటాను. అవసరమైతే మీరు ఒక హత్య చేసినా దాన్ని కప్పిపుచ్చడానికి నేను సాయం చేస్తానేమో (నవ్వుతూ). కానీ, అబద్ధాలు చెప్పే వారిని మాత్రం నేను భరించలేను" అని అన్నారు.

ఆమె ఇంకా వివరిస్తూ, "నా ముఖం మీదే అబద్ధం చెప్పి, దాన్ని నేను నమ్మేంత మూరు?రాలిని అని అవతలి వారు అనుకున్నప్పుడు నాకు చాలా కోపం వస్తుంది. సమస్య కేవలం అబద్ధం చెప్పడం కాదు, అవతలి వారు మనల్ని అంత తెలివితక్కువ వారని భావించడమే అసలు సమస్య" అని తమన్నా తన అభిప్రాయాన్ని స్పష్టంగా చెప్పారు. గతంలో తమన్నా, నటుడు విజయ్ వర్మతో ప్రేమలో ఉన్న విషయం తెలిసిందే. 2023లో 'లస్ట్ స్టోరీస్ 2' వెబ్ సిరీస్ ప్రమోషన్ల సమయంలో వీరిద్దరూ తమ సంబంధాన్ని అధికారికంగా ప్రకటించారు. తరచూ పలు కార్యక్రమాలకు, పార్టీలకు కలిసి హాజరయ్యారు. అయితే, ఇటీవలే వీరిద్దరూ విడిపోయినట్లు వార్తలు వచ్చాయి. గతంలో ఓ ఇంటర్వ్యూలో కూడా తమన్నా మాట్లాడుతూ, తాను ఒక గొప్ప జీవిత భాగస్వామిగా మారేందుకు ప్రయత్నిస్తున్నానని పేర్కొన్నారు. "ఎవరి జీవితంలోకి నేను వెళ్లినా, వారు గత జన్మలో ఏదో పుణ్యం చేసుకున్నందుకే నేను దొరికానని భావించాలి. ఆ అదృష్టవంతుడి కోసం నేను నన్ను నేను తీర్చిదిద్దుకుంటున్నాను" అని ఆమె చెప్పడం గమనార్హం. తాజా వ్యాఖ్యలతో బంధంలో నిజాయతీకి ఆమె ఎంత విలువిస్తారో స్పష్టమవుతోంది.

Edited, Printed, Published & Owned by **LEKKALA SREENU** and Published from D.NO: 4-14/5-201, Revenue Ward NO. 57, Aganampudi, Near Toll Gate, Duvvada, Talarivanipalem,VISAKHAPATNAM, AP-530049 and Printed at **Guddapuvalasa Ramani**, D.No. 18-135/1/1, Opp. Apollo Hospital, Pedagadhili, VISAKHAPATNAM, A.P.-530040. E-mail: Pathakamnews.ap@gmail.com, **Mobile No: 7097975757, Reg No. APTEL/25/A2082**